నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

జీవో 33 ను తక్షణమే రద్దు చేయాలి

నవతెలంగాణ- నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2024- 25 కు సంబంధించి మెడికల్ అడ్మిషన్లలో స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన జీవో 33ను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో వల్ల మెడికల్ విద్యార్థుల భవిష్యత్తు ప్రశాంతకంగా మారిందన్నారు. మెడికల్ విద్యార్థులకు స్థానికత నిర్ధారణ ప్రక్రియలో చేసినటువంటి మార్పు కారణంగా స్థానిక విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని స్వరాష్ట్రంలోని విద్యార్థులే స్థానికేతరులుగా మారే దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ విధానం వల్ల ఎంతోమంది విద్యార్థులు వైద్య విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. గత ప్రక్రియను కొనసాగించి స్వరాష్ట్రంలోని విద్యార్థులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గేట్ వాల్ శుభ్రపరిచి, లీకులు సరి చేయాలి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డు అర్బన్ కాలనీలో గేటు వాల్ లపైన మూతలు లేక మురికి నీరు చేరి మంచినీరు కలుషితం అవుతుందని, వెంటనే సరి చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన నల్లగొండ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాద్ అహ్మద్ కు ఆన్లైన్లో వినతిపత్రం పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత మంచినీటి గేట్ వాల్ ఛాంబర్ లో నీరు నిల్వ ఉండి మంచినీరు కలుషితం అవుతున్నదని తెలిపారు. అదేవిధంగా మరొక గేట్ వాల్ ఛాంబర్ కు పై మూత లేకపోవడంతో చెత్తాచెదారం తో నిండి ఉందని, అలాగే రోజు వాడకపు నీరు బోర్ వాటర్ సంబంధించిన గేట్ వాల్ కు చాంబర్ లు కట్టక వదిలివేయడంతో గుంతలుగా ఉండి దారిన పోయేవారు గుంతలో పడి ప్రమాదాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే బోరు వాటర్, రక్షిత మంచినీటి సరఫరా గేట్ వాల్ శుభ్రపరచి, లీకులు సరి చేసి అవసరమైన చోట గేట్ వాల్ ను వెంటనే నిర్మించాలని కోరారు.

సుంకిశాల సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి
- సుంకిశాలను సందర్శించిన సీపీఐ(ఎం) బృందం



నవతెలంగాణ -పెద్దవూర

సుంకిశాల ప్రాజెక్టు సైడ్ వాల్ కూలిపోవడంపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్ట రిత్యా చర్య తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండలంలో సుంకిశాల ప్రాజెక్టు రిటెయినింగ్ వాల్ పడిపోయిన ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు. నిర్మాణం చేస్తున్న మెగా ఇంజనీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కాల పరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వాళ్ళు లేకపోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదన్నారు. పర్వేదుల నుండి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని, రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదని చెప్పారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుండి వస్తున్నప్పుడు సిమెంటు పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ప్రతినిధి బృందంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పి నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పర్యటనకు ఏర్పాట్లు చేయాలి

- పూర్తి వివరాలతో అధికారులు హాజరు కావాలి

కలెక్టర్ నారాయణరెడ్డి



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మిర్యాలగూడ, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని లిఫ్ట్ ఇరిగేషన్లు, నీటి పారుదల పనుల పై సమీక్ష నిమిత్తం ఆదివారం జిల్లాకు వస్తున్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి జిల్లా పర్యటన ఏర్పాట్ల విషయమై శనివారం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆదివారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి మధ్యాహ్నం 2 గంటలకు నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం సైట్ కు చేరుకుంటారని, అక్కడే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని అన్ని ఎత్తిపోతల పథకాలు, నీటిపారుదల పనులపై ఇరిగేషన్, రెవెన్యూ ఇతర సంబంధిత అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు దున్నపోతుల గండి నుండి బయలుదేరి 4.20 కి డిండి చేరుకుంటానని, అక్కడ దేవరకొండ నియోజకవర్గానికి సంబంధించిన అన్ని సాగునీటి పనులపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీక్ష అనంతరం తిరిగి సాయంత్రం 6 గంటలకు మంత్రి హైదరాబాద్ వెళ్తారని పేర్కొన్నారు. నీటిపారుదల శాఖ మంత్రి లిఫ్ట్ ఇరిగేషన్, నీటిపారుదల పనులపై సమీక్ష సందర్భంగా దున్నపోతుల గండి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్ట్, అలాగే మిర్యాలగూడ, దేవరకొండ నియోజక వర్గాలకు సంబంధించిన నీటిపారుదల పనులు సమీక్షిస్తారని, అందువల్ల జిల్లాలో చేపట్టిన మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి పూర్తి వివరాలతో అధికారులు హాజరుకావాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా భూసేకరణకు సంబంధించిన వివరాలతో రెవెన్యూ అధికారులు హాజరు కావాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సంబందిత అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకించి సమీక్ష సందర్భంగా అవసరమైన నోట్స్ ను ముందే సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నాగార్జునసాగర్ ప్రాజెక్టు సీఈ నాగేశ్వరావు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిండి ప్రాజెక్టు ఇంజనీర్లు, డిఎఫ్ఓ రాజశేఖర్, సంబంధిత ఆర్డీవోలు, తహసిల్దారులు పాల్గొన్నారు.

రావిరాల అంజయ్యకు డాక్టరేట్ సముచితం



- ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

బహుముఖ ప్రజ్ఞాశాలి రావిరాల అంజయ్యకు డాక్టరేట్ రావడం సముచితమని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో ఎస్సీ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు మాడుగుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన అంజయ్య సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంజయ్య ఉపాధ్యాయుడు మాత్రమే కాదని రచయితగా కవిగా గాయకుడిగా నటునిగా అందరి మన్ననలు పొందుతున్నారన్నారు. మేధావిగా పేరు పొందిన అంజయ్య భవిష్యత్ లో మరెన్నో డాక్టరేట్ లు పొందాలని ఆకాంక్షించారు. అనంతరం అంజయ్యను శాలువా, పూలదండలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలోమాజీ జడ్పీటీసీ దోసపాటి శ్రీనివాస్, సామాజిక వేత్త జాడి రాజు, బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మారం శ్రీనివాస్, రాపోలు పరమేశ్, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు సోమయ్య, గోపయ్య, మట్టయ్య, ఎడ్విన్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

న్యూవిజన్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ- నకిరేకల్

నకిరేకల్ లో జరిగిన 38వ నేషనల్ షాతోకాన్ కరాటే చాంపియన్ షిప్ లో న్యూ విజన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరచాలని పాఠశాల ప్రిన్సిపాల్ బి అశోక్ కుమార్ తెలిపారు. పాఠశాలలోని 6వ తరగతికి చెందిన టి. పూర్ణచంద్, జి. వికాస్, టి. వరుణ్ సందేశ్, ఎం. సాయి సహస్ర, ఎ. దీప్తిక, సహస్రలు గోల్డ్ మెడల్, కతాస్ విభాగంలో 7వ తరగతికి విభాగంలో పి. స్నిగ్ధ, బి. తేజశ్రీ, సి. హెచ్. చంద్రశ్రీ నందన్, జి. దీక్షిత, ఎస్. అర్చనలు టీమ్ విభాగంలో చాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్లు తెలిపారు. 8వ తరగతికి చెందిన ఎస్. సూర్యతేజ, పి. గౌతమ్, పి. రాజ్కుమార్, 9వ తరగతికి చెందిన సి. హెచ్ రాంచరణ్ కుమ్ము విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఏ. అంజిబాబు, ప్రిన్సిపాల్ బి అశోక్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.





డిండిలో హెలిప్యాడ్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ -డిండి

రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి డిండికి నేడు విచ్చేస్తున్న సందర్భంగా స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలూనాయక్ శనివారం పరిశీలించారు. దేవరకొండ నియోజకవర్గంలోని పెండింగ్ ప్రాజెక్టు పనులపై ఆదివారం డిండి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రివ్యూసమావేశానికి మంత్రి హాజరవుతున్నారు. ఏర్పాట్లను అధికారులు, పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు, డీఎస్పీ గిరిబాబు, నీటిపారుదల శాఖా డిఈ ప్రభాకర్, సిఈ సురేష్, ఎస్సై డి.రాజు, ఎలక్ట్రికల్ ఏఈ, డిండి మాజీ ఉపసర్పంచ్ నూకం వెంకటేష్, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు మూడావత్ భీముడు, కాంగ్రెస్ నాయకులు పోలం లక్ష్మణ్, దినేష్, సాయి, శ్రీనివాస్‌గౌడ్, సిపిఐ మండల సహాయకార్యదర్శి బొల్లె శైలేష్ పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్‌లు ధ్వంసం

- సైలెన్సర్లు మార్పడి చేసి ఇబ్బందులు కలిగిస్తే క్రిమినల్ కేసులు
- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్



నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్న 80 వాహనాల సైలెన్సర్స్ లను అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో క్లాక్ టవర్ కూడలి వద్దశనివారం రోడ్డు రోలర్ తో ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పి ఆదేశాల స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మాడిఫైడ్ సైలెన్సర్లు గల 80 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి సైలెన్సర్స్ తీసివేయించి రోడ్డు రోలర్ తో తొక్కిస్తు ధ్వంసం చేసినట్టు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని, సైలెన్సర్లను ఎలాంటి మార్పుడి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, ట్రాఫిక్ సిఐ క్రాంతి, 2 టౌన్ సిఐ డానియల్, 1 టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, 2 టౌన్ యస్. ఐ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.



డిండి ఎత్తిపోతల పథకం
డీపీఆర్ ను వెంటనే ఆమోదించాలి

- పోరాట కొనసాగింపు కార్యాచరణ ప్రకటించిన సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో క్షామ పీడిత, ఫ్లోరైడ్ ప్రాంతాలైన దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను వెంటనే ఆమోదించి సాగునీరు అందించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో జీవో ఎంఎస్ నెంబర్ 107 ద్వారా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం డిండి ఎత్తిపోతల పథకానికి రోజుకు అర టీఎంసీ చొప్పున 60 రోజులలో, 30 టీఎంసీల నీరు జిల్లాలోని సింగరాజుపల్లి, గొట్టిముక్కుల, చింతపల్లి, లక్ష్మణాపురం, శివన్న గూడెం రిజర్వాయర్లు నింపి సాగునీరు అందించడం ద్వారా మునుగోడు, దేవరకొండ ప్రాంతాలను వ్యవసాయ రంగానికి నీరు అందించి అభివృద్ధి చేయాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. రిజర్వాయర్లకు సంబంధించిన పనులు కొంతమేరకు జరిగాయన్నారు. కీలకమైన డీపీఆర్ ను ఆమోదించకపోవడం, అదేవిధంగా సుమారు 27 కిలోమీటర్ల కాలువని తవ్వే పనులకు సంబంధించిన పర్యావరణ అనుమతుల కోసం లేఖలు రాయకపోవడం ద్వారా ఆ ప్రభుత్వం తీవ్రమైన తప్పిదానికి పాల్పడిందని విమర్శించారు. డిండి ఎత్తిపోతల పథకానికి డీపీఆర్ ఆమోదింపజేసి అధిక నిధులు కేటాయించి ప్రాజెక్టు పూర్తయ్యే వరకు సీపీఐ(ఎం) దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా 15 రోజుల పోరాట కార్యాచరణను ఆయన ప్రకటించారు. ఈ విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నారి ఐలయ్య, బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, చినపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు మల్లం మహేష్, దండెంపల్లి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రోజువారి కార్యాచరణ...

డిండి ఎత్తిపోతల పథకం సాధన కోసం కొనసాగింపుగా తక్షణమే కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

- ఈ నెల 11, 12 తేదీలలో మండల కమిటీ సమావేశాలు నిర్వహించాలి.
- అ నెల12 నుండి 19 వరకు గ్రామాల వారిగా సంతకాల సేకరణ చేపట్టాలి.
- ఈ నెల 20 నుండి 26 వరకు మండల కేంద్రాలలో తహసీల్దార్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు.
- సెప్టెంబర్ 2న సేకరించిన సంతకాల ను తీసుకొని జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించే కార్యక్రమం .



పిల్లల్లో మార్పు వచ్చేలా చూసే బాధ్యత తల్లిదండ్రులదే

- సీఐ రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

మత్తు పదార్థాలకు బానిసైన వారి పిల్లలకు కౌన్సిలింగ్ ఇప్పించి బాధ్యతగా వారి లో మార్పు వచ్చేలా డ్రగ్స్ రహిత సమాజం కోసం తల్లిదండ్రులు కృషి చేయాలని నల్గొండ వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి కోరారు. గంజాయి, డ్రగ్స్ కి బానిసైన యువతకు శనివారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి కేసులలో ఉన్న నిందితులని, గంజాయి అలవాటైన బానిసలకు మత్తు పదార్థాలు సేవించడం వలన కలిగే అనర్థాలు, దుష్పరిణామాలు గురించి వివరిస్తూ వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ ఇచ్చినట్టు తెలిపారు. మత్తు పదార్థాలకు బానిసైన వెంటనే వారిని బాధ్యతగా కౌన్సిలింగ్ కి తీసుకొని వచ్చి మత్తు పదార్థాల వ్యసనానికి దూరమయ్యేలా చూడటమే కాకుండా వారి బంగారు భవిష్యత్తు కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

పేదలకు వరం సీఎంఆర్ఎఫ్

- ఎమ్మెల్యే వీరేశం



నవతెలంగాణ- నకిరేకల్

పేదలకువరం సీఎంఆర్ఎఫ్ అని ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం స్థానిక పన్నాలగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామన్నపేట, కేతపల్లి మండలాల గ్రామాలకు చెందిన 120 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ 59 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఇవ్వని చెక్కులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజా పాలన వచ్చిన తర్వాత నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు ప్రజా పాలనలో ప్రభుత్వం చాలా వేగంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. నాగార్జునసాగర్ నిండిన తర్వాత పానగల్ నుండి ఐటిపాముల వరకు నీరందిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నేటితో ముగుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, కేతేపల్లి మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్, నకిరేకల్ మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసుపాదం, వివిధ మండలాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డిండి లో ప్రాజెక్టులపై సమీక్ష

- హాజరుకానున్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల పురోగతి మరియు నూతన ప్రతిపాదిత ప్రాజెక్టులపై నేడు డిండి లో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఆదివారం సాయంత్రం 4 గంటలకు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఆవరణలో జరిగే సమీక్ష సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి ,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొనున్నట్లు తెలిపారు.

రామచందర్‌రావు మరణం తీరనిలోటు



నవతెలంగాణ- డిండి

సీపీఐ రాష్ట్ర కార్యాలయ కార్యదర్శి రామచందర్‌రావు మరణం పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. రామచందర్‌రావు క్రమశిక్షణ కలిగిన వక్తిఅని, ప్రతిరోజు సీపీఐ కార్యాలయానికి ఉదయం వచ్చి అన్ని పత్రికలు చదివి ముఖ్యమైన వార్తలను తెలిసేందుకు కింద గీతలు గీసేవారని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



నవ తెలంగాణ- నకిరేకల్

ఎన్నికల సమయంలో అడ్డగోలుగా హామీలిచ్చి అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా విఫలమైందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీల్లో అరకొర అమలు చేసి అసలు హామీలను ఆటకెక్కించారని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు కావస్తున్న పాలనలో అలసత్వం కనబడుతూనే ఉందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి పనులు, వంద పడకల ఆసుపత్రి, రోడ్లు, స్మశాన వాటిక పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. గ్రామాల్లో కావలసిన మౌలిక సదుపాయాలను కల్పించారన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో గ్రామాలలో రైతులకు సమస్యలు లేకున్నా సమస్యలు సృష్టించి నాయకులు లక్షల రూపాయలు దండుకుంటున్నారని, పోలీస్ స్టేషన్ల చుట్టూ రైతులు తిరగలేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నకిరేకల్ పట్టణంలో మున్సిపల్ చైర్మన్ పై అవిశ్వాసం పేరిట బెదిరించి సంతకాల సేకరణ చేశారన్నారు. చైర్మెన్ విధులకు ఆటంకం కలిగించారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలన చేయాలని, ఇంటి దగ్గర కూర్చొని ఎవరికి బిల్లు రాకుండా తీర్మానాలు చేయడం, ఆటవిక పాలన సాగిస్తున్నారని అన్నారు. అవిశ్వాసాల పేరిట, బెదిరింపుల పేరిట, పోలీస్ స్టేషన్లో వేదికగా పెట్టుకొని పరిపాలన సాగిస్తే ప్రజలు కూడా గమనిస్తున్నారని అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ సోమ యాదగిరి, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు సామ శ్రీనివాస్ రెడ్డి, రాచకొండ వెంకన్న, నడికుడి వెంకటేశ్వర్లు, గుర్రం గణేష్, శంకర్, వెంకన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

పలకలు పంపిణీ



నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ ఉద్యమకారులు పేదల డాక్టరు చెరుకు సుధాకర్ లక్ష్మి ల పెళ్లి రోజు సందర్భంగా మండల పరిధి లో గల ఆదర్శ నగర్ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తిరుమలగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సావని సోమేష్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పలకలను పంపిణీ చేయడం అభినందనీయమని ప్రతి ఒక్కరూ సేవ మార్గంలో ముందుకు రావాలని పేద మధ్య తరగతి పిల్లలకోసం వారి చదువుల కోసం చెరుకు సుధాకర్ లక్ష్మి చేస్తున్న కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త బి. కవిత అంగన్వాడీ ఆయా రాములమ్మ తల్లితండ్రులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగులకు అన్నదానం

నవతెలంగాణ-మునగాల



మునగాల ఎస్సై ప్రవీణ్‌కుమార్ కుమారుడు భైరవ రుద్ర పుట్టినరోజు సందర్భంగా శనివారం మానసిక వికలాంగులకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృథా ఖర్చులకు సొమ్మును దుబరా చేసే దాని కన్నా పేదలకు అన్నదానంతోనే సంతృప్తి కలుగుతుందని చెప్పారు.ఆశ్రమ నిర్వాహకులు శనగల జగన్మోహన్‌రావు మాట్లాడుతూ ఎస్సై ప్రవీణ్‌కుమార్‌ను ఆదర్శంగా తీసుకొని మానసిక వికలాంగులకు సహకారం అందించాలని కోరారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిన పాలకులు

- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు**

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయ కార్మికుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు విమర్శించారు.శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని అమరవీల స్మారక భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల 2024-2025 బడ్జెట్- ఉపాధి- సంక్షేమం- కనీస వేతనాలు' అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇటీవల పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీకి కేవలంరూ. 86 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించడం తగదన్నారు. ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకానికి కేవలం రూ.36 వేల కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని విమర్శించారు. ఈ బడ్జెట్ లో కార్పొరేట్ శక్తులను , విదేశీ పెట్టుబడి దారుల సంతృప్తి పరచడం తప్పదేశంలో ఉన్న ప్రజల కష్టాలను తీర్చే బడ్జెట్ కాదన్నారు.ఆహార ఉత్పత్తి ధరలు3.8 నుండి7.5శాతం కు పెరిగాయన్నారు. గత బడ్జెట్‌లో ఆహార భద్రతకు రూ.2,12 వేల కోట్ల రూపాయలు కేటాయించిన ప్రభుత్వం ఈ బడ్జెట్ లోరూ. 2 వేల కోట్ల రూపాయలు తగ్గించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తేఆహార భద్రతను పూర్తిగావిస్మరించినట్టుగా ఉందన్నారు.నేషనల్ క్రైమ్ బ్యూరో ప్రకారంరైతుల ఆత్మహత్యల కంటే గ్రామీణ పేదల ఆత్మహత్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామీణ ప్రాంతాలలో 70% గా ఉన్న ఉపాధి కూలీలకు గత బడ్జెట్ లో రూ. 86 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, ఈ సంవత్సరం కూడా యధావిధిగా కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీకిరెండు లక్షల కోట్లరూపాయ లుకేటాయించాల్సి ఉందన్నారు. ఉపాధి కూలీల వేతనాల పెంపు, వ్యవసాయ కార్మికుల కూలీల పెంపు వంటిప్రతిపాదనలు బడ్జెట్ లో లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. వృద్ధులు వితంతువులు, వికలాంగులకురూ. 96 00కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించిన ప్రభుత్వం స్వల్పంగా రూ.9652కోట్ల కేటాయించిందన్నారు.విద్య,వైద్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన తదితర పథకాలకు నామమాత్రంగానే నిధుల కేటాయింపు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. శాసనసభలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2024-2025 బడ్జెట్ లో కేటాయింపులు ఘనంగా ఉన్నాయని, కేటాయించిన బడ్జెట్‌ను చిత్తశుద్ధితో ప్రభుత్వం ఖర్చు చేయాలని కోరారు.తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోసనపోయిన హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం (బికేఎంయు) జిల్లా ప్రధాన కార్యదర్శి దూళిపాక ధనుంజయనాయుడు, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుపల్లె వెంకట్‌రెడ్డి,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు సైదులు, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా నాయకులుజడ వెంకటేశ్వర్లు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, జీఎంపీఎస్ జిల్లా నాయకులుపాశం వెంకట్ నారాయణ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుగుండు సైదయ్య, హమాలి సంఘం నాయకులు కాలింగి నరసింహారావు, రైస్ మిల్ డ్రైవర్ల సంఘంనాయకులు సిహెచ్ మల్లయ్యరిక్షా యూనియన్ నాయకులు ఎం.రమేశ్, వ్యవసాయకార్మిక సంఘం మండల నాయకురాలు శశికళ తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- **ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ**

నవ తెలంగాణ-సూర్యాపేట



సంక్షేమ వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సంక్షేమ వసతి గృహలలో సర్వే నిర్వహించిన అనంతరం జరిగిన సమావేశంలో అయన మాట్లాడారు. సంక్షేమ వసతి గృహాలకు పక్కా భవనాలు లేక అద్దె భవనాలలో విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వ%శీ% అద్దె మూడు సంవత్సరాలుగా చెల్లించక పోవడంతో విద్యార్థులను హాస్టల్స్ నుండి ఓనర్లు ఖాళీ చేయిస్తున్న దుస్థితి ఏర్పడిందన్నారు. ఏ ఒక్క హాస్టల్లో కూడా 2023-24 మెనూ సక్రమంగా అమలు కావడం లేదని పేర్కొన్నారు. బియ్యం సరిగా లేకపోవడంతో ముద్దలుగా ఉన్న ఆహారం, వార్డెన్ వర్కర్ల నిర్లక్ష్యంతో నీళ్ల చారు, నీళ్ల మజ్జిగలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇంతవరకు మెస్, కాస్మోటిక్ చార్జీలు విడుదల కాలేదన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు అవుతున్న హాస్టల్స్ లో ప్లేట్స్, బాక్స్, బెడ్ షీట్స్, స్టడీ చైర్లు యూనిఫాంలు ఇవ్వలేదన్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్ , జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్, మధు, గణేష్, సంతోష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ 50వ అవతరణ దినోత్సవం

నవ తెలంగాణ-సూర్యాపేట



ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) 50వ అవతరణ దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు సిహెచ్ రాములు పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. 1974 ఆగస్టు 10 న ఆవిర్భవించిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యుటిఎఫ్) ఉపాధ్యాయులకు రీ గ్రూపింగ్ స్కేలు సాధించడం, అప్రెంటిస్ విధానం రద్దు, రెండు సంవత్సరాల కాలానికి రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం జరిగిందని తెలిపారు. 2008లో 13 రోజుల సమ్మె జయప్రదం చేయడం, 2009లో ఉపాధ్యాయులకు 32వేల పదోన్నతులు సాధించడం,2014 లోతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిరంతరం విద్యారంగ బాగు కోసం ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నదని వివరించారు. .ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ సోమయ్య ,రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు వి రమేష్ ,ఆడిట్ కమిటీ సభ్యులు చిలక రమేష్ ,వివో టి టి కన్వీనర్ డీలాలు, అకాడమిక్ కమిటీ కన్వీనర్ ఆర్ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ డి శ్రీనివాసచారి, సాంస్కృతి కమిటీ కన్వీనర్ బి ఆనంద్, వివిధ మండల శాఖల బాధ్యులు ఎస్ సైదా, ఏ సీనయ్య, ఎం యాదయ్య, ఎస్ అంజయ్య, కే రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

జెన్‌కో నుండి విద్యుత్ ఉత్పాదన

- **పులిచింతల ప్రాజెక్టుకు కొనసాగుతున్న నీటి ప్రవాహం**

నవతెలంగాణ-చింతలపాలెం



పులిచింతల ప్రాజెక్టు జెన్‌కో నుండి విద్యుత్ ఉత్పాదనా జరుగుతుందని మొత్తం నాలుగు యూనిట్లు ద్వారా 120 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలదని, ప్రస్తుతం నాలుగు యూనిట్ల ద్వారా 80 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని ఎస్ఈ దేశ్య నాయక్ అన్నారు. విద్యుత్ ఉత్పాదనా కోసం 16000 క్యూసెక్కుల నీరు వినియోగిస్తున్నారని తెలిపారు.పులిచింతల ప్రాజెక్టుకు నీటి ప్రవాహం కొనసాగుతున్నదన్నారు .పులిచింతల ప్రాజెక్టు నాగార్జున సాగర్ గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయడంతో పులిచింతల ప్రాజెక్టు ఇంకా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టుకు 3,29,189 క్యూసెక్కుల నీరు రాగా, ప్రాజెక్టు అధికారులు 13 రేడియల్ గేట్లను 2.5 మీటర్ల, 2 గేట్లు 3 మీటర్ల ఎత్తి, 3,29,189 క్యూసెక్కుల నీటిని కిందికి వదులుతున్నారన్నారు.పూర్తి స్థాయి నీటి మట్టం 45.77 టీఎంసీలు కాగా ప్రస్తుత నీటినిల్వ 36.85 టీఎంసీలుగా ఉంది. పూర్తిస్థాయి నీటి మట్టం 175 అడుగులకు గాను 168.86 అడుగుల నీటిమట్టం ఉందని అధికారులు చెబుతున్నారు.

వలసొచ్చిన వాళ్లకే ప్రాధాన్యత

నవతెలంగాణ-మఠంపల్లి



కాంగ్రెస్ గెలిచిన తర్వాత ఇతరపార్టీల నుండి వలసవచ్చిన వారికే పై నాయకత్వం ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ పార్టీ సీనియర్ నాయకులు చౌటపల్లికి చెందిన సింగారపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు. మండలంలో సొంత పార్టీ వారిని అణిచి కాంగ్రెస్ గెలిచిన తర్వాత పార్టీలోకి వలసొచ్చిన బీఆర్ఎస్ ధనబలం వున్నావారే పార్టీలో పెత్తనం చేస్తున్నారన్నారు.కాంగ్రెస్ జెండా భుజాన మోసిన వాడికి చిప్ప చేతికిచ్చి గేటు బయట కూర్చోపెట్టిన చరిత్ర హుజూర్‌నగర్ పార్టీకి ఉందన్నారు.తమ పరిస్థితి ఇలానే కొనసాగితే రాబోయే రోజుల్లో అన్ని నిజాలు బయటపెడతామని హెచ్చరించారు. తాము ఎదురురొమ్ము చూపించే వాళ్ళమే కానీ వెన్ను చూపించే వాళ్ళం కాదన్నారు.

నాటు కోళ్లు మృతిపై ఫిర్యాదు

నవతెలంగాణ-కోదాదరూరల్

నాటు కోళ్ల మృతి చెందడంతో రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన వింత సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది.బాధితురాలు నర్సింగోజు గీత తెలిపిన వివరాల



ప్రకారం.. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన తను గత కొన్ని సంవత్సరాలుగా 38 శాల్తీయల కోళ్లను పెంచుకుంటున్నా. తమ ఇంటి సమీపంలో యరగాని లక్ష్మయ్య పంట పొలము ఉన్నదని ఆ పొలం వ్యక్తికి మాకు ఎలాంటి గొడవలు లేవు. కానీ ఇటీవల అడ్లూరు గ్రామానికి చెందిన కోటిరెడ్డి అనే వ్యక్తి కౌలుకు తీసుకున్నాడు. కౌలుకు తీసుకుని భూమిని దున్నాడు ఎలాంటి పంట వేయలేదు. గతంలో మందు పెట్టడంతో సుమారు 28 శాల్తీల కోళ్ళ చనిపోయాయి.ఇలా చనిపోవడం ఏంటని కోటిరెడ్డిని పిలిపించి చూపించాను.మొదటి తప్పు కదా పోనీలే అనుకుంటే, మరలా మందు పెట్టారు.తొమ్మిది నాటు కోళు చనిపోయాయి. ఈ విధంగా నా నాటు కోళ్లకు మందు పెట్టి సుమారు 38 శాల్తీల కోళ్ల మృత్యువాత పడ్డాయి. దీనిపై కేసు నమోదు చేసి సదరు వ్యక్తిపై చట్టప్రకారం చర్య తీసుకోవాలని రూరల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.





గడ్డం వెంకట్‌రెడ్డి మృతి బాధాకరం

- **యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు**

నవతెలంగాణ- కోదాదరూరల్

యూటీఎఫ్ డివిజన్ సీనియర్ నాయకులు ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం వెంకట్‌రెడ్డి మృతి ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరని లోటని యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు అన్నారు. శనివారం పట్టణంలోని నయనగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన గడ్డం వెంకట్‌రెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.వెంకట్‌రెడ్డి యూటీఎఫ్ బలోపేతానికి చేసిన కృషిని స్మరించారు.వెంకట్‌రెడ్డి ఆశయాలను సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సోంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు,జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చిలక రమేశ్, మండల బాధ్యులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య మండ ఉపేందర్, ఆంజనేయులు, బాలరాజు, మాదాసుబాబు, శ్రీను, గోవర్ధన్,బావ్‌సింగ్, సుబ్బారావు, సాంబశివరావు, వీరన్న,భరత్‌బాబు, కిషోర్, నూకతోటిశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో:.

యూటీఎఫ్ సీనియర్ నాయకులు గడ్డం వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు.ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టాప్రా ధ్వర్యంలో: తెలంగాణ ఆల్ ఫ్రెండ్స్ రిటైర్డ్ పర్సన్స్ యూనియన్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో మృతి చెందిన ఆ సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డికి నివాళులర్పించారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వెంకటరెడ్డి చేసిన సేవలను స్మరించారు. వెంకట్‌రెడ్డి మృతి టాప్ర సంఘానికి తీరని లోటన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చుండూరు ప్రసాదరావు, కోదాడ డివిజన్ ప్రధాన కార్యదర్శి టి.వీరబాబు నాయకులు కృష్ణయ్య,జి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలపరిధిలోని ఆకుపాముల గ్రామంలో శనివారం సీనియర్ సిటిజన్ గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు.ఈ ఎన్నికకు ముఖ్యఅతిథిగా ఆ సంఘం జిల్లా అ ధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు.కనిపెంచిన తల్లిదండ్రులను పిల్లలు నిర్లక్ష్యం చేయరాదని సూచించారు.వృద్ధాప్యంలో వున్న తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నా రు.అధ్యక్షకార్యదర్శులుగా వల్లపురెడ్డి పుల్లారెడ్డి,రాజుల అంజయ్య, ఉపాధ్యక్షులు రామరాజు, సహాయ కార్యదర్శి బాలెంల నర్సయ్య కోశాధికారి వల్లపురెడ్డి వెంకటరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి దొంతగాని అంజయ్య,కార్యవర్గ సభ్యులు రాజులు పుల్లయ్య,పోలేపల్లి వెంకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మెడికల్ హబ్‌గా మారుతున్న సూర్యాపేట

- **డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్**

నవ తెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రం మెడికల్ హబ్ గా మారుతుందని ప్రముఖ వైద్యులు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. శనివారం స్థానిక విద్యానగర్ లోని జనని డయాగ్నస్టిక్ సెంటర్ బిల్డింగ్ మొదటి అంతస్తులో ఏర్పాటు చేసిన వినూత్న డెంటల్ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జిల్లా ప్రజలు వైద్య సేవల కోసం హైదరాబాదు కు వెళ్లవలసిన అవసరం లేకుండా కార్డియాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ , నెఫ్రలజీ వంటి ఆధునిక వైద్య సేవలు సూర్యాపేట లో అందుబాటులోకి రావడం హర్షదాయకమని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యానగర్ లో వినూత్న డెంటల్ హాస్పిటల్ నెలకొల్పడం అభినందనియమని నిర్వహకులను అభినందించారు. వినూత్న డెంటల్ హాస్పిటల్ వైద్యురాలు ప్రవళ్లిక మాట్లాడుతూ శనివారం, ఆదివారం, సోమవారం నాడు తమ ఆసుపత్రి లో 50% డిస్కౌంట్ తో వైద్యం అందించబడుతుందని పేర్కొన్నారు. ఈ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వినూత్న హాస్పిటల్ యాజమాన్యం నగేష్, మధుకర్, డాక్టర్ ఉదయ్, డాక్టర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

పుర చైర్మెన్ పై అవిశ్వాసం నెగ్గడం ఖాయం

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ పై ఈనెల 12న పెట్టిన అవిశ్వాసం నెగ్గడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసు పాదం, పార్టీ సీనియర్ నాయకుడు పన్నాల రాఘవరెడ్డి తెలిపారు. శనివారం నకిరేకల్ పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నకిరేకల్ మున్సిపాలిటీ ఎంతో అభివృద్ధి జరుగుతుందని ఆశించిన ప్రజలకు చివరకు నిరాశ మిగిలింది అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటి పరిధిలో ప్రజలు కనీస మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ఆశించిన అభివృద్ధి జరగకపోవడంతోనే ప్రస్తుత మున్సిపల్ చైర్మన్ పై కౌన్సిలర్లు అవిశ్వాసానికి నోటీసులు ఇచ్చారని, అభివృద్ధి కోసం జరుగుతున్న ఈ అవిశ్వాసం నెగ్గడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. సమావేశంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

నవతెలంగాణ-హుజూర్ నగర్



క్రీడలు శారీరక మానసిక సంతోషాన్ని పెంపొందిస్తాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి అన్నారు శనివారం బార్ అసోసియేషన్ హాలులో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఆగస్టు 15 సందర్భంగా న్యాయవాదులకు కోర్టు సిబ్బందికి కోర్టు కానిస్టేబుళ్లకు క్రీడల పోటీలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని రెండింటిని కూడా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు గెలుపొందిన వారికి ఆగస్టు 15 వేడుకలు అనంతరం న్యాయమూర్తులచే బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో క్రీడల కార్యదర్శి గూగుల్ లోతునాయక్, న్యాయవాదులు కాలువ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, జనగాని యాదగిరి, జుట్టుకొండ సత్యనారాయణ, కుక్కడప్పుబాలకృష్ణ,బానోత్ సురేష్, బుడుగ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

నవతెలంగాణ -చిట్యాల



పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి పేద మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. పేద మహిళలకు చేయుత ఇవ్వాలని లక్ష్యంతో రోటరీ క్లబ్ గతంలో వాటర్ ప్లాంట్ లు ,సైకిల్లు, కుట్టు మిషన్లు మొదలగు సేవలు అందించడమే రోటరీ క్లబ్ లక్ష్యమని అన్నారు.రోటరీ క్లబ్ అధ్యక్షులు గుండెబోయిన సైదులు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ చైర్మన్ న్యూ క్లబ్ జూన్ 3 ఎంపల్లి బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ ఎంపల్ల వెంకటరెడ్డి, చైర్మన్ ఇంటర్ క్లబ్ రిలేషన్ జూన్ 3 గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి ,క్లబ్ ప్రధాన కార్యదర్శి కంభంపాటి నరసింహ, కోశాధికారి ఎడ్ల శ్రీశైలం , ట్రైలర్ మాధగోని రమేష్, రోటరీ క్లబ్ సభ్యులు వరకాంతం భాస్కర్ రెడ్డి, గుండెబోయిన శివ సాయి, కసిరెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు భోనాల పండుగ

- **భక్తుల పాలిటి కొంగుబంగారంగా వెలసిన ముత్యాలమ్మ**
- **ఏర్పాట్లు పూర్తి చేసిన దేవాలయా కమిటీ**

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లా కేంద్రంలోని కృష్ణ టాకీస్ వద్ద నెలకొన్న కొన్ని ఏండ్ల చరిత్ర గలిగిన శ్రీ ఊర ముత్యాలమ్మ భోనాల పండుగ నేడు ఆదివారం ప్రారంభం కానుంది. పట్టణ ,పరిసర ప్రాంత ప్రజలను చల్లగా చూస్తూ అంటు వ్యాధుల నుండి రక్షిస్తూ పంటలను పచ్చగా ఉండేలా చేస్తూ ఊరి పొలిమేరలో తరతరాలుగా సదా కాపుగా ఉండే దేవత గా ముత్యాలమ్మ ని భక్తులు కొలుస్తారు. శనివారం ఉదయం నుంచే స్థానిక ముత్యాలమ్మ బజార్ లో గల దేవాలయం లో కమిటీ సభ్యులు మామిడి తోరణాల అలంకరణలతో అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఆదివారం వేకువ జామున నుంచే భక్తులు భారీగా ఆలయానికి మొక్కులు తీర్చుకొనేందుకు వస్తుంటారు. సాయంత్రం భోనాల ఊరేగింపులు ,పోతరాజుల ఆటలు, శివశక్తుల విన్యాసాలు వాడ వాడల ఘనంగా జరుగనున్నాయి.

భోనం విశిష్టత

రుతు పవనాలు ప్రవేశించి వర్షాకాలం ప్రారంభం కాగానే మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలతో పాటు ఇతర సీజనల్ వ్యాధులు ప్రబలుతుంటాయి. ఈ వ్యాధుల నివారణకు భోనాల పండుగకు సంబంధం ఉంది. వేప ఆకు క్రిమినాశనిగా పనిచేస్తుంది. అందుకే రోగ నిరోధక కోసమే ఇంటికి వేపతోరణాలు కడతారు. భోనాల కుండకు వేప ఆకులు కడతారు .భోజనం ప్రకృతి అయితే దాని వికృతి పదమే భోనం. మహిళలు అమ్మవారికి కొత్త చీరలు అదేవిధంగా అమ్మవారి నైవేద్యంగా కల్లుసాక, బెల్లంసాక, పరమాన్నం, పెరుగన్నం, పచ్చిపులుసు, పానకం నైవేద్యంగా పెడతారు.

భోనాల పండుగలో గుగ్గిలం మైసాసి పొగలు, జంతు బలిలు వెనుక అంతర్యం

భోనాల ఊరేగింపు సమయంలో గుగ్గిలం లేదా మైసాషి పొగ వేస్తారు. ఇంతకు పొగ ఎందుకు వేస్తారు అంటే వానాకాలంలో దోమలు ఇతర క్రిమి కీటకాలు చాలా వ్యాపిస్తాయి. అప్పుడు ఆ పొగ వేయడం వల్ల ఎటువంటి క్రిమి కీటకాలైన మరణిస్తాయి. అందువల్ల పొగలు వేస్తారు. భోనాల పండుగలో ప్రధానంగా ముఖ్యమైనది బలి. ఈ బలికి కూడా ప్రధాన శాస్త్రీయ కారణాలు ఉన్నాయని చెప్పవచ్చు. వానాకాలం వలన వచ్చే అంటూ వ్యాధులు మనుషుల కన్నా ముందు కోళ్లకు, మేకలకు త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి బలి ఇవ్వడం కూడా ఒక కారణం అని చెప్పవచ్చు.

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

సీఎం సహాయనిధి పేదలకు వరం

నవతెలంగాణ-చౌటుప్పల్

సీఎం సహాయనిధి పేదలకు వరంలాంటిదని మున్సిపల్ కౌన్సిలర్ బండమీది మల్లేశం అన్నారు.శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో ఇద్దరు బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగోని లింగస్వామి యాదవ్, ఊదరి నర్సింహా, కల్లెం దయాకర్‌రెడ్డి, బండమీది వెంకటేశ్, ఎల్లయ్య, మాందోరి సురేశ్, బాతరాజు యాదయ్య, కొమ్ము లక్ష్మయ్య, ఎర్రగోని నవీన్‌యాదవ్ పాల్గొన్నారు.



ఆలేరు ఇన్‌చార్జి ఎస్ఐగా అనిల్‌కుమార్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరుఇన్‌చార్జి ఎస్ఐగా, యాదగిరిగుట్ట గుట్ట ఎస్ఐగా విధులు నిర్వహించిన 2014 బ్యాచ్ చెందిన ఎం.అనిల్‌కుమార్ శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు.గతంలో హైదరాబాద్ జవహర్‌నగర్, బహదూర్‌పురతో పాటు పాటు మరో రెండు ప్రాంతాల్లో ఎస్ఐగా విధులు నిర్వహించారు. గతంలో ఎస్ఐగా పనిచేసిన జి.వెంకటశ్రీను వీఆర్‌లో ఎల్బీనగర్ సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.



ప్రజలు మెచ్చిన కమ్యూనిస్టు పిట్టల శ్రీనివాస్

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు
- పిట్టల శ్రీనివాస్ స్మారకస్థూపం ఆవిష్కరణ, సంతాప సభ
- పార్టీ ఆధ్వర్యంలో శ్రీనివాస్ కుటుంబానికి రూ.50వేల ఆర్థికసాయం

నవతెలంగాణ-రామన్నపేట

ప్రజలు మెచ్చిన నిక్కార్సైన కమ్యూనిస్టు పిట్టల శ్రీనివాస్ అని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పిట్టల శ్రీనివాస్ స్మారకార్థంగా నిర్మించిన స్మారకస్థూపం ఆవిష్కరించి, అనంతరం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాపసభలో ఆయన ప్రసంగించారు.పిట్టల శ్రీనివాస్ చిన్న తనం నుండి సీపీఐ(ఎం) పార్టీకి ఆకర్శితుడై డీవైఎఫ్ఐ ఉద్యమంలో చురుకుగా పనిచేసి, రామన్నపేట పట్టణ కేంద్రంలో రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు, క్రికెట్ పోటీలు నిర్వహించి యువతను చైతన్యం చేశారన్నారు. పార్టీ, ప్రజాసంఘాలు చేసే అనేక ఉద్యమాల్లో ముందు బాగాన నిలిచి పేదల పక్షానపోరాటం చేశారాన్నారు.పార్టీ మండల కమిటి సభ్యుడిగా పట్టణకేంద్రంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారాన్నారు.మత్స్యకారులు, వ్యవసాయ కార్మికులు, టైలర్స్ ఎదుర్కొనే సమస్యలపై కార్యకర్తలను ఏకంచేసి పోరాటం నడిపారన్నారు. రామన్నపేటలో రాజకీయాలకతీతంగా అందరిలో కలగలుపుగా ఉంటూ అందరు మెచ్చిన కమ్యూనిస్టు కార్యకర్త పిట్టల శ్రీనివాస్ అన్నారు. పేదలందరికీ సమాన అవకాశాలు రావాలని, దోపిడి లేని సమాజం కావాలని కోరుకోవడమే పిట్టల శ్రీనివాస్‌కు మనమిచ్చే ఘనమైన నివాళి అన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు ఆటా-పాటలతో పిట్టల శ్రీనివాస్‌కు జోహార్లర్పించారు.పార్టీ మండల కమిటి ఆధ్వర్యంలో పిట్టల శ్రీనివాస్ కుటుంబానికి రూ. 50వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కమిటీ సభ్యులు పైళ్ళ ఆశయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శివర్గ సభ్యులు గాదె నరేందర్, ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడివెంకట్‌రెడ్డి, కందుల హనుమంతు, గొరిగె సోములు,కూరెల్ల నర్సింహాచారి, వనం ఉపేందర్, బోయినిఆనంద్, బల్గూరి అంజయ్య, బావండ్లపల్లి బాలరాజు, గన్నెబోయినవిజయభాస్కర్, గంటేపాక శివకుమార్, దేశపాక రవి, బావండ్లపల్లి సత్యం, మునికుంట్ల లెనిన్, గోగు లింగస్వామి, నకిరేకంటి రాము, బండెల భిక్షం, వేముల మల్లేశం, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.





రేపు రౌండ్‌టేబుల్ సమావేశం

నవతెలంగాణ-గుండాల

దేవాదుల ఎత్తిపోతలు వెంటనే ప్రారంభించి గోదావరినది జలాలతో జనగామ జిల్లాలోని నవాబుపేట రిజర్వాయర్ నింపాలని కోరుతూ గుండాలలో ఈనెల12న జరిగే రౌండ్‌టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు కోరారు.శనివారం మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఎగువరాష్ట్రాల్లో నెల రోజులుగా కురుస్తున్న భారీవర్షాల వల్ల గోదావరి నదికి వరదలొచ్చి నీరంతా సముద్రం పాలవుతుంటే ఇరిగేషన్ శాఖ అధికారులు కండ్లు అప్పగించి చూస్తున్నారే తప్ప రిజర్వాయర్ నింపడానికి కార్యాచరణ ప్రారంభించడం లేదని విమర్శించారు.ప్రభుత్వానికి ముందు చూపు లేకనే ప్రధానకాలువలు కంపచెట్లు,పూడికతో నిండి పోయాయన్నారు.గుండాల మండలంలో మోతాదు కంటే తక్కువ వర్షపాతం నమోదు కావడం వల్ల వరి సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయిందన్నారు.మండలంలోని అభ్యుదయ భావాలు గల వివిధ రాజకీయ పక్షాల నాయకులు,అపార అనుభవం కలిగిన మాజీ మండల ప్రజాప్రతినిధులు,రైతుసంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు,మేధావులంతా సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.



కోమటిరెడ్డి లక్ష్మీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మెన్ బండ్రు శోభారాణి శనివారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి భార్య కోమటిరెడ్డి లక్ష్మీ జన్మదినం సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆమెను సన్మానించారు. పూలబొకే అందజేశారు.హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



వయనాడ్ వరద బాధితులకు సంఘీభావం నిధి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొండ చర్యలు విరిగిపడి, భారీగా వరదలు వచ్చి అనేక మంది ప్రాణాలు కోల్పోయిన సంఘటన కేరళ రాష్ట్రంలోని వయనాడు ప్రాంతంలో జరిగింది. ఆ ప్రాంత వాసులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు తమ వంతు ప్రయత్నంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని జమిలపేట గ్రామంలో శనివారం రూ.5770 సేకరించి వరదబాధితులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు రేసు రామచంద్రారెడ్డి, నాయకులు చినాల నర్సింహ, కదారి నాగరాజు, కార్తీక్,శ్రీనివాస్,గిరి, మెట్టు పవన్, తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఐలు వెంకటశ్రీను, అనిల్‌కుమార్‌లకు సన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు ఎస్ఐగా బదిలీపై వెళ్తున్న జి.వెంకటశ్రీను, నూతనంగా ఇన్‌చార్జి ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం అనిల్ కుమార్‌లున ఆలేరు మండలకేంద్రంలో శనివారం పలువురు శాలువాతో ఘనంగా సన్మానించారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది జి వెంకటశ్రీనును శాలువాతో సన్మానించడంతో పాటు, పూలు చల్లి వీడ్కోలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ, యాదగిరి, కానిస్టేబుల్ జైపాల్, సైదులు, చంద్రశేఖర్, నవీన్, రమేష్, గోవర్ధన్, సద్దాం పాష, శ్రీనివాస్, నరసింహ,మాహిళ కానిస్టేబుల్ విజయలక్ష్మి, మల్లిక , లావణ్య , నవతెలంగాణ రిపోర్టర్ ఎలుగల కుమారస్వామి, స్థానిక నాయకులు పుట్ట మల్లేశం,మొరిగాడి వెంకటేష్, మామిడాల అంజయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ ఆరే మల్లేశం, ఎగిడి శ్రీశైలం, జట్టసిదులు, పత్తి వెంకటేష్, హేమేంధర్, అజయ్, భాస్కర్,భరత్,చింటూ, బాలరాజు, ప్రశాంత్, లైట్ మోటార్స్ వెహికల్ అసోసియేషన్ సభ్యులు మక్బూల్, కరుణాకర్, శ్రీనివాస్, ప్రశాంతు, మల్లేష్, సాగర్, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



షరతుల్లేకుండా రైతు రుణమాఫీ అమలు చేయాలి

నవతెలంగాణ-బొమ్మలరామారం

ఎలాంటి షరతులు లేకుండా రైతుల రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా కమిటీ సభ్యులు ర్యకలశ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండలకేంద్రంలో రైతుసంఘం మండల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం నేటికీ 40 శాతం లోపు రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన షరుతులను ఎత్తేసి రుణమాఫీకి కావాల్సిన రూ.31 వేల కోట్ల నిధులను వెంటనే విడుదలచేయాలని అన్నారు. రేషన్ కార్డులు, ఐటీ రిటర్న్స్, రీ షెడ్యూల్ లాంటి నిబంధనలను సవరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు సంవత్సరానికి 15వేల రూపాయలు రైతు భరోసా కింద వేస్తానని చెప్పినట్లుగా వెంటనే వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ప్రభుత్వం వచ్చాక రబీ సీజన్‌లో వేయాల్సిన రైతు భరోసా డబ్బులను వేయలేదన్నారు. అదే విధంగా ఖరీఫ్ సీజన్ కూడా ప్రారంభమై మధ్యలోకి వచ్చిందన్నారు.ఈ రెండు సీజన్ల డబ్బులను రైతుల ఖాతాల్లో త్వరితగతిన జమ చేయాలని అన్నారు.ఈ సమావేశానికి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కమిటీ సభ్యులు కిష్టయ్య, దేవేందర్, వెంకటేష్, దేశెట్టి సత్యనారాయణ,మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి సిలివేరి శ్వేతకు డాక్టరేట్

- సర్వత్రా వ్యక్తమవుతున్న అభినందనలు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన సిలివేరి శ్వేత ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో పరిశోధన చేసి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేటు అందుకున్న సందర్భంగా గ్రామంలో శ్వేతకు సర్వత్ర అభినందనలు వ్యక్తమవుతున్నాయి. సంగారెడ్డి జిల్లా సదాశివపేట గ్రామానికి చెందిన సిలివేరి శ్వేత పాఠశాల విద్య సదాశివపేటలోని రవీంద్ర మోడల్ స్కూల్ లో, సంగారెడ్డిలో ఇంటర్మీడియేట్ నాగార్జున జూనియర్ కళాశాలలో, ముత్తంగిలో బి.టెక్ (ఇ.సి.ఇ)స్టాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో, పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఎం.ఇ. ఉస్మానియా ఇంజనీరింగ్ కళాశాలలో చదివారు.ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో పవర్ సర్క్యూట్స్ ఫర్ అంబాసిడర్ ఎంబేడ్డేడ్, వీఎల్ ఎస్ ఐ అప్లికేషన్స్ అనే అంశం మీద ప్రొఫెసర్ నూక శివశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో చేసిన పరిశోధనా అంశం ప్రపంచంలో అత్యంత ప్రతిష్టాత్మక సైంటిఫిక్ జర్నల్స్ స్కూపస్, యస్‌సిఐలో కూడా ప్రచురించారు.వెల్లంకి గ్రామానికి చెందిన వనం రవీందర్‌తో వివాహం అయినా చదువు మీద వున్న ఆసక్తితో డాక్టరేట్ సాధించాలనే పట్టుదలతో చదివి డాక్టరేట్ సాధించడం అభినందనీయం.



కాంట్రాక్ట్,అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి. యూసుఫ్, ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ జిల్లా నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక బైపాస్‌రోడ్‌లోని వివేరాహోటల్‌లో జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లవుతున్నప్పటికి పెట్టుబడిదారీ విధానం ఇంకా కొనసాగుతుందన్నారు.కార్మిక వర్గం దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మికచట్టాలు 29 చట్టాలను సమూలంగా రద్దుచేసి పెట్టుబడుదాలకు అనుకూలంగా 4 కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం మార్చేసిందన్నారు.మహాలక్ష్మి పథకంతో ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు రూ.10వేలిచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.గోరేటి రాములు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సహాయకార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్, బీసీహక్కుల సాధన సమితి జిల్లా కార్యదర్శి ఏశాలఅశోక్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు గనబోయిన వెంకటేష్, గొరిగే నర్సింహ,గోపగాని రాజు, బీరకాయల మల్లేష్, సోమన్న సబిత, జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్‌బాబు పాల్గొన్నారు.

పిలాయిపల్లి కాల్వ ద్వారా నీరందించాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెంలో నీటి ఎద్దడి కారణంగా బోర్లు ఎండిపోయి సుమారు 200 ఎకరాలు నార్లు ఎండిపోతున్నాయని, దీంతో పిలాయిపల్లి కాల్వ ద్వారా నీటిని తరలించాలని కోరుతూ శనివారం హైద్రాబాద్‌లోని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని తన నివాసంలో విన్నవించారు. వెంటనే రాజగోపాల్‌రెడ్డి అధికారులకు ఫోన్ చేసి పైప్‌లైన్ పనులను పరిశీలించి, ఎస్టిమేషన్ వేయించి తీసుకురావాలని ఎమ్మెల్యే ఆదేశించారని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండమీది మల్లేశం, నాయకులు బండారు నర్సింహారెడ్డి, పర్నె ధర్మారెడ్డి, ఊదరి నర్సింహా, ఎర్రగోని లింగస్వామియాదవ్, కొమ్ము లక్ష్మయ్య బండమీది ఎల్లయ్య సంకబుడ్డి అయిలయ్య పాల్గొన్నారు.



గౌడసంఘం సమావేశం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గౌడ సంఘంలో శనివారం గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడసంఘం నాయకులు మాట్లాడుతూ ఈ నెల 29న గౌడసంఘం భవనానికి మరో అదనపు భవన నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గౌడ సంఘం నాయకులు, కులస్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం మాజీ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, ఉపాధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, చెవగోని వెంకటేశం, సహాయకార్యదర్శి మునుకుంట్ల సత్యనారాయణ, తొర్పునూరి బాబుగౌడ్, కోశాధికారి ఉప్మాగుల రమేశ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి చెరుకు లింగస్వామి, బొడిగె బాలకృష్ణ, వర్కాల పాండు, తొర్పునూరి శ్రీను, వర్కాల రవి, చెరుకు సత్యనారాయణ, ఉడుగు ఇస్తారి, పాలకుర్ల స్వామి, మారుపాకులసైదులు, చింతకింది గాంధీ, ఉప్మాగుల శ్రీశైలం పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేసిన మన సమిష్టి సేవా ఫౌండేషన్

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని ఇస్కిల్ల గ్రామానికి చెందిన భక్కతల మల్లయ్య అనారోగ్యంతో మృతి చెందారు.కుటుంబ పెద్ద కోల్పోవడంతో వారి కుటుంబ పోషణకు దయనీయంగా మారడంతో సమాచారం తెలుసుకున్న 370 సభ్యులు గల మన సమిష్టి సేవ ఫౌండేషన్ శనివారం మల్లయ్య కుటుం బానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్ర మంలో బందెలా అశోక్, పుసుకూరి నాగ రాజు, తాటిపాముల నరేష్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.



పల్లె సంతోష్‌గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట

మండలకేంద్రంలో శనివారం బీఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరిగౌడ్, మాజీ జెడ్పీటీసీ చామకూర గోపాల్‌గౌడ్ సంతోష్‌గౌడ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్, మండల సెక్రెటరీ జనరల్ సంధిలా భాస్కర్‌గౌడ్,ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకులజస్వంత్, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సర్పంచులఫోరం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ ప్రతినిధులఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్యగౌడ్ పాల్గొన్నారు.అదేవిధంగా బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌కు కూడా వీరందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



రైతు కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన రైతు చిన్నంస్వామి (65) రామచంద్రపురం గ్రామానికి చెందిన కోల మహేష్ (53) సంవత్సరాలు అనారోగ్యంతో చనిపోగా చందుపట్ల బ్యాంకు తరపున ఒక్కో కుటుంబానికి రూ.30వేల ఆర్థికసాయాన్ని ఆ బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బురు మహేందర్, భువనగిరి సావిత్రమ్మ, సంఘం సిబ్బంది, సీఈఓ దంతూరి నర్సింహ, మాజీ సర్పంచులు చిన్నం పాండు, చిన్నం శ్రీనివాస్, సభ్యులు,రైతులు పాల్గొన్నారు.



గురుకుల పాఠశాలలో పేరెంట్స్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో రెండోవ శనివారం సందర్భంగా ప్రిన్సిపాల్ రమా ఆధ్వర్యంలో నూతన పేరెంట్స్ కమిటీ ఎన్నికను నిర్వహించారు. అధ్యక్షుడిగా మందుల కిరణ్, ఉపాధ్యక్షునిగా డప్పు.యాదగిరి,సెక్రెటరీగా కూరపాటి .సుమలత, జాయింట్ సెక్రెటరీగా సిర్పంగి బాలకృష్ణ, కమిటీ సభ్యులు సంజీవ, బీరయ్య,యాదగిరి, నర్సింహ, జనార్ధన్ ఎన్నికయ్యారు.అనంతరం అధ్యక్షుడు మందుల. కిరణ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన కమిటీ సభ్యులకు ,విద్యార్థుల తల్లిదండ్రుల ప్రత్యేక కృతజ్ఞలు తెలియజేశారు.పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతానని తెలిపారు.పాఠశాలలోని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజపేటలో రైతు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రమైన రాజపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా రోడ్డుపైన బైఠాయించిన కారె నవీన్ ఒంటిపై అకస్మాత్తుగా పెట్రోల్ పోసుకొని అగ్గిపెట్టతో నిప్పంటించుకునే ప్రయత్నం చేశాడు. ఆ సమయంలో సమీపంలో ఉన్న బిర్రు శ్యామ్‌తో పాటు మరికొందరు అగ్గిపెట్టెను లాక్కొని నవీన్ ఒంటిపై నీటిని పోశారు. తన పట్టా భూమిలో కొంత భాగం శ్మశాన వాటికగా మార్చారని.. తనకు న్యాయం జరగడంలేదని నవీన్ తనఆక్రోశాన్ని వెళ్లగక్కాడు.విషయం తెలుసుకున్న పోలీసులు ఎస్సై నాగుల ఉపేందర్ ఆదేశాల మేరకు ఘటనాస్థలానికి చేరుకొని నవీన్‌కు నచ్చజెప్పారు.అదే సమయంలో వచ్చిన ఆర్టీసీ బస్సు ముందు బైఠాయించి చనిపోతానని నవీన్ హెచ్చరించాడు.సుమారు అరగంట పాటు పోలీసులు అక్కడికి చేరుకున్న ప్రజలు నచ్చజెప్పి అదుపులోకి తీసు కున్నారు.తనకు న్యాయం జరగక పోతే ఆత్మహత్యే శరణ్యం అంటూ బాధితుడు హెచ్చరి ంచాడు.ఈ విషయంపై పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించినా న్యాయం జరగలేదని వాపో యాడు. గ్రామపెద్దలు న్యాయం చేయాలని కోరాడు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తాతల కాలం నాటి నుండి అదే స్థలం శ్మశానవాటికగా వాడుతున్నామని, ఇటీవల కాలంలో గ్రామ పెద్దలు ఏడు గుంటల స్థలాన్ని స్మశాన వాటికకు తీర్మానం చేశారని,ఆ ఒప్పందపత్రంలో ఈ మధ్యకాలంలో కొనుగోలు చేసిన నవీన్ కుటుంబ సభ్యుల సంతకాలు కూడా ఉన్నాయని శ్మశానవాటిక హక్కుదారులైన హరిజనులు పేర్కొన్నారు.



నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

ఘనంగా యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆవిర్భవించి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలోని ఆసంఘం కార్యాలయంలో ఆ సంఘం సీనియర్ నాయకులు పి విద్యాసాగర్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి ఎం. రాజశేఖర్ రెడ్డి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎడ్ల సైదులు, పెరుమాల వెంకటేశం, కోశాధికారి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు గేర నర్సింహా, నలపరాజు వెంకన్న , ఆడిట్ కమిటీ సభ్యులు పగిళ్ల సైదులు, అకడమిక్ కన్వీనర్ పి. నర్సింహా, కొమర్రాజు సైదులు, శ్యామ్ కుమార్, సిహెచ్. రవీందర్, వివిధ మండల శాఖల బాధ్యులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ -చివ్వెంల



మండలకేంద్రంలో శనివారం నిర్వహించిన పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ సర్వసభ్య సమావేశంలో మండల శాఖకు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం నాయకులు వెల్లడించారు. అధ్యక్షులుగా షేక్ బషీర్, ప్రధాన కార్యదర్శి గా పొదిల రవీందర్, అసోసియేట్ అధ్యక్షులుగా గుత్తికొండ మోహన్ రెడ్డి, కార్యదర్శిగా బానోత్ సైదా నాయక్, మహిళా ఉపాధ్యక్షురాలుగా టీపీ మల్లేశ్వరి, మహిళా కార్యదర్శిగా టి.మంజులను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా మర్రు చొక్కారావు, దండుగుల ఎల్లయ్య వ్యవహరించారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జ్యోతుల చంద్రశేఖర్, చింతరెడ్డి రామలింగారెడ్డి, మాసపత్రిక సంపాదక వర్గ సభ్యులు తంగేళ్ల జితేందర్ రెడ్డి, మాజీ జిల్లా గౌరవాధ్యక్షులు కందుకూరు శివశంకర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కట్కూరి రవీందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాజా ఖలీల్ అహ్మద్ ఖాన్ కార్యదర్శి గిరి ప్రసాద్ పి.ప్రతాప్ , కొల్లు సత్యనారాయణ రెడ్డి, బండారు చంద్రారెడ్డి, దేగల కృష్ణ పాల్గొన్నారు.

జనసంద్రంగా మారినా నాగార్జునసాగర్

- 26 గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటివిడుదల
- పర్యాటకులకు కనీస సౌకర్యాలు కరువు
- భారీగా ట్రాఫిక్ జాం,పోలీసుల బందోబస్తు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ డ్యాం 26 గేట్ల ద్వారా నీటివిడుదల కొనసాగుతుండడంతో పాల ధారాల పరవళ్లు తొక్కుతున్న అపురూప దృశ్యాలను చూసేందుకు వస్తున్న పర్యాటకులతో నాగార్జునసాగర్ శనివారం జనసంద్రంగా మారింది. హిల్ కాలనీ నుండి పైలాన్ కాలనీ వరకు ఎటు చూసినా పర్యాటకుల కోలాహలం నెలకొంది. ఎగువ నుండి స్థిరంగా వరద కొనసాగుతుంది. వచ్చిన నీటిని వచ్చినట్టు దిగువు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి 3,55,549 క్యూసెక్కుల వరద నీరు నాగార్జునసాగర్ రిజర్వాయర్ కు వస్తుండటంతో డ్యామ్ అధికారులు 26 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.16గేట్లను 10 అడుగులు,10 గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 3,12,756 క్యూసెక్కుల నీటిని మొత్తం 26గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 588.00 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 306.1010 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,029 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 3597 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8367 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు.రిజర్వాయర్ నుండి మొత్తం 3,55,549 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



పర్యాటకులకు కనీస సౌకర్యాలు కరువు

నాగార్జునసాగర్‌కు వచ్చిన పర్యాటకులకు కనీస సౌకర్యాలు అనేక అవస్థలు పడ్డారు.నాగార్జునసాగర్ కి భారీగా తరలివచ్చిన పర్యాటకులకు భద్రత పరిరక్షణ అంతా పోలీస్ యంత్రాంగమే చేపడుతుండడం హర్షించదగిన విషయం. పర్యాటకులకు కావలసిన కనీస సౌకర్యాలను, రెవెన్యూ మున్సిపల్, వైద్యశాఖ అధికారులు ఏర్పాటు చేయలేదు.అత్యవసర పరిస్థితిలో



పర్యాటకులకు ఇబ్బంది తలెత్తినప్పుడు అత్యవసర సేవలు అందించడానికి అంబులెన్స్ కానీ మెడికల్ క్యాంపును కానీ వైద్య శాఖ వారు ఏర్పాటు చేయలేదు .మున్సిపల్ రెవెన్యూ శాఖ వారు వచ్చిన పర్యాటకులు కనీసం మంచినీరు కానీ ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు వచ్చిన పర్యాటకులు మహిళలు మల విసర్జనకు బహిరంగ ప్రదేశాలకి వెళ్లవలసిన పరిస్థితి నెలకొని ఉన్నది. నేడు ఆదివారం సెలవు దినం కావడంతో ఇంకా ఎక్కువ మంది సాగర్ కు పర్యాటకులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి కావలసిన వసతులు కల్పించాలని పర్యాటకులు కోరుతున్నారు.

పర్యాటకుల తాకిడి

నాగార్జునసాగర్ డ్యాం అందాలను చూడడానికి శనివారం సెలవు దినం కావడంతో పర్యాటకులు భారీ ఎత్తున తరలివచ్చారు నాగార్జునసాగర్ ఎటు చూసినా పర్యాటకులతో జనసంద్రంగా మారింది.ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లో శనివారం హిల్ కాలనీ లోని బుద్ధవనం, లాంచీస్టేషన్, డ్యామ్ పరిసరాలు పర్యాటకులతో నిండిపోయాయి. తెలంగాణ టూరిజం కృష్ణానదిలో ఏర్పాటు చేసిన లాంచీలో జాలీ ట్రిప్పునకు, నాగార్జునకొండకు వెళ్లేందుకు పర్యాటకులు ఆసక్తి కనబర్చారు.

భారీగా ట్రాఫిక్ జాం

నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ 26 గేట్లు ఎత్తడంతో డ్యామ్ చూసేందుకు పర్యాటకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. నీటి ప్రవాహాన్ని చూసేందుకు జనం వాహనాలు ఆపేస్తుండటంతో నాగార్జునసాగర్ పైలాన్ పెట్రోల్ బంక్ నుండి నూతన వంతెన వరకు రోడ్డుపై ట్రాఫిక్ జాం అయ్యింది. దీంతో 2 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి.పెట్రోల్ బాంక్ నుండి నూతన వంతెన వరకు వాహనాలు భారీగా రావడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.నూతన వంతెన వద్ద కిలో మీటర్ మేర ట్రాఫిక్ మరింతగా పెరిగింది. మెయిన్ రోడ్డు పక్కనే వాహనాలు నిలిపడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం కలుగుతుంది.నాగార్జునసాగర్ పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా భారీ బందోబస్తును నిర్వహించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని వెలిమినేడు గ్రామంలో శనివారం ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శనివారం ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేశబోయిన స్వరూప నరసింహ, అంతటి నరసింహ ,సుర్కంటి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాల పరామర్శ

మండలంలోని వివిధ గ్రామాలలో శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పర్యటించారు .తాళ్ల వెల్లంల గ్రామానికి చెందిన పామనగుండ్ల వెంకన్న అనారోగ్యంతో మరణించగా ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు .గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాసర్ల రాజు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన మీదల స్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెలిమినేడు గ్రామానికి చెందిన రూపని ఎల్లయ్య ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన రూపని లక్ష్మీకాంతం కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిట్టంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడి కృష్ణయ్య ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు బొంగోని చెరువు గ్రామానికి చెందిన కట్ట శంకరయ్య మరణించగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,



కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ,గుడిపాటి లక్ష్మీ నరసింహ వడ్డేపల్లి శ్రీశైలం, అద్దెల లింగారెడ్డి జనగాం రవీందర్ గౌడ్ , అంతటి నరసింహ, సుర్కంటి సత్తిరెడ్డి తదితరులు ఉన్నారు.

తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక భోనాలు

- కోడి శివ ఇంట్లో నుండి తొలి భోనం ఎత్తిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

నవ తెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక భోనాల పండుగ అని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.నేడు జరిగే శ్రీశ్రీశ్రీ ఊర ముత్యాలమ్మ అమ్మవారి భోనాల మహోత్సవం సందర్భంగా శనివారం స్థానిక 25 వ వార్డులో కోడి లక్ష్మయ్య, నరసమ్మ ల ఇంటి నుండి ఆయన తొలి భోనం ఎత్తి కోడి శివ కు అందించారు. ఇదే సందర్భంగా పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి అమ్మవారికి పట్టు చీర, పసుపు కుంకుమ, గాజుల బుట్టను నెత్తిన పెట్టుకొని రాగ మహిళలు జల బిందెలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు.ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి వ్యాధుల బారిన పడకుండా వెయ్యి కండ్లతో కాపాడమని అమ్మవారిని మొక్కే పండుగ భోనాల ఉత్సవం అని పేర్కొన్నారు. ఆదివారం నిర్వహించే ఈ మహోత్సవాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఆనందంగా



జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల వేనారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, సీనియర్ నాయకులు చకిలం రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అన్నమయ్య రాము, నాయకులు గుంటి సైదులు, మోర మల్సూర్, పబ్బు వెంకన్న, పెండ్యాల రమణ, మేడబోయిన సోమరాజు, కోలా లక్ష్మయ్య, యాదగిరి,కోలా నాగరాజు, సారగండ్ల రాములు,మెడబోయిన నాగరాజు, హరీష్,సాయి ముదిరాజ్, కృష్ణ, శబరి,మహేష్,కుంభం రాజేందర్, కోడి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా 3వ మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-సూర్యాపేట



ఈ నెల25న నిర్వహించనున్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు ఐతబోనరాంబాబు గౌడ్, జిల్లా కార్యదర్శి పాల్వాయి జానయ్య పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి10 సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు వివక్ష గురవుతున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇచ్చి అన్ని కార్పొరేట్ ఆసుపత్రిలో హెల్త్ కార్డులు చెల్లుబాటు అయ్యేవిధంగా, కుటుంబ సభ్యులకు ఉచిత వైద్యం అందే విధంగా చూడాలన్నారు. జర్నలిస్టు పిల్లలందరికీ కార్పోరేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందించాలని, అదేవిధంగా అక్రమంగా జర్నలిస్టుల పై పెట్టిన కేసులను ఉపసంహరించుకోని జర్నలిస్టు రక్షణ కోసం కఠినమైన చట్టాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల హక్కుల కోసం సంఘ సభ్యులు ఈనెల 25వ తారీఖున జరగనున్న సమావేశాన్ని అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయిని శ్రీనివాస రావు, వెంకట్ రెడ్డి, ఎరుకల సైదులు గౌడ్, నందిపాటి సైదులు,రామారావు, రెడ్డి బిక్షం రూథర్, దోసపాటి అజయ్ గౌడ్, వేల్పుల ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎస్‌హెచ్‌ఎం పోస్టులు మంజూరు చేయాలి

- డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య

నవ తెలంగాణ-సూర్యాపేట



పదివేల పిఎస్ హెచ్ ఎం పోస్టులను మంజూరు చేసి ఎస్ జి టి లకు న్యాయం చేయాలని డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం. సోమయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన పదోన్నతుల ప్రక్రియ ఉపాధ్యాయుల సంతోష పరిచిందని కానీ యస్.జి.టి ఉపాధ్యాయులు తమకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారని తెలిపారు. వారికి కూడా పది వేల ప్రైమరీ స్కూల్ హెచ్ ఎం పోస్టులు మంజూరు చేసి ఉమ్మడి ప్రాతిపదికన బి. ఈ. డి వారికి కూడా ప్రమోషన్ అవకాశం కల్పించాలన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు అందరినీ రిలీవ్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సి. హెచ్ వెంకటేశ్వర్లు,జిల్లా అధ్యక్షులు ఆర్ లింగయ్య, ప్రధానకార్యదర్శి బి. వి. రావ్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎం దశరథ రామారావు, పి వెంకటేశ్వర్లు, కె యోగానంద్, సి. హెచ్. కవిత, జిల్లా ఉపాధ్యక్షులు, కె వేణు, జి ఆనంద్ భాస్కర్, జె. రమణ, జిల్లా కార్యదర్శి టి ప్రభాకర్, బి క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



వయనాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేరళ వయనాడ్ వరదల వల్ల నష్ట పోయిన బాధితులకు ఆదుకోవాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శనివారం విరాళాలు సేకరించారు. పట్టణంలోని సాగర్ రోడ్ లోని ప్రధాన వీధులలో వ్యాపార వాణిజ్య దుకాణాలను తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ అకాల వరదల వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారని ఎంతోమంది నిర్వాసితులయ్యారని వ్యక్తం చేశారు వరదల వల్ల నష్టపోయిన బాధితులకు మానవత దృక్పథంతో ఆదుకోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా పరిగణించి బాధితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రూ.39వేలు విరాళాలు సేకరించి జిల్లాకమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, అయూబ్, నాయకులు కోటిరెడ్డి, గోవర్ధనా, ఊర్మిల, కోడి రెక్క మల్లయ్య, దేశిరం నాయక్, వెంకటయ్య, వెంకట్ రెడ్డి, కరీం, బాషా తదితరులు పాల్గొన్నారు.

సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల పేరెంట్స్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చిన్న నారాయణపురంలో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ కట్టంగూర్ కు సంబంధించిన నూతన పేరెంట్స్ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. 5 వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో కమిటీ ఏర్పాటు చేశారు. ప్రతి తరగతి నుండి ఇద్దరు చొప్పున మొత్తం 32 మందిని కమిటీలో ఎన్నుకున్నారు.. పేరెంట్స్ కమిటీ అధ్యక్షునిగా కోక చంద్రశేఖర్, వైస్ చైర్మెన్‌గా బీపంగి సుమలత, ప్రధాన కార్యదర్శి కొమ్ము యాదగిరి, సహాయ కార్యదర్శి సైదులు, కోశాధికారి పోకల కరుణాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి రుద్రవరం దశరథ లతోపాటు 26 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ బాధ్యులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శమంతకమణి అభినందనలు తెలిపారు. అలాగే పాఠశాల కాంప్లెక్స్ లో ఉన్న పలు సమస్యల గురించి కమిటీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాజియా బేగం, కృష్ణవేణి ఉన్నారు..

అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ - మద్దిరాల



అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై మధు నాయుడు అన్నారు.శనివారం మండల కేంద్రం లో ప్రజలకు సీసీ కెమెరాల పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దొంగతనాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టేందుకు ప్రతి ఒక్క షాపులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు మండల కేంద్రంలో అపరిచిత వ్యక్తుల కనబడినచో తక్షణమే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ వీరసోములు, కానిస్టేబుల్ చందు, అంజి ,పాషా తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ -నకిరేకల్

పట్టణంలోని కడపర్తి రోడ్డు ఒకటో వార్డుకు చెందిన లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు ఉప్పల వెంకటరమణ తండ్రి బాల నరసయ్య అనారోగ్యంతో మృతి చెందారు. అదేవిధంగా ఎస్సీ కాలనీకి చెందిన టెలికం డి ఈ రిటైర్మెంట్ ఉద్యోగి ఒంటెపాక రవికుమార్ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం ఇరు మృతదేహాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

గంజాయిని విక్రయించినా,తాగినా చట్టరీత్యా చర్యలు

- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్

గంజాయిని సేవించిన విక్రయించిన రవాణా చేసిన వారిపై చట్టరీత్యాచార్యులు తీసుకుంటామని జిల్లా అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ హెచ్చరించారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో తల్లిదండ్రులు, సైకియాట్రిస్ట్ డాక్టర్ అనిల్ సమక్షంలో యువతకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సేవిస్తేఆరోగ్యం పై పడే ప్రభావం, దాని వల్లనే కలిగే దుష్పరిణామాల, నష్టాల ను గూర్చి వివరించారు. డ్రగ్ రహిత సమాజమే లక్ష్యంగా రోజూ స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. యువత యుక్తవయస్సులో గంజాయి కి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని అన్నారు. యువత మాదక ద్రవ్యాల అలవాటు పడకుండా తల్లితండ్రుల పై బాధ్యత ఉందని అన్నారు.ఒక్క సారి గంజాయి,డ్రగ్స్ కి అలవాటు పడితే ఆర్థికంగా,ఆరోగ్యం పై అనేక రకాలుగా



ప్రభావం పడుతుందని అన్నారు.ఎవరైనా డ్రగ్స్, గంజాయి విక్రయించిన, రవాణా చేసిన, సేవించినట్లు తెలిస్తే వెంటనే డ్రగ్ కంట్రోల్ నంబర్ 8712670266 సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి నార్కట్ పల్లి సిఐ నాగరాజు, ఆర్ ఐ సంతోష్, యస్ఐ లు నాగరాజు, ధర్మాక్రాంతి కుమార్, విష్ణు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

- ఏరియాస్పత్రిలో పండ్లు పంపిణీ
- రక్తదాన శిబిరం ఏర్పాటు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా భువనగిరి పట్టణంలోని స్వయంభు గణపతి గుడిలో పూజ నిర్వహించి, జిల్లా ప్రభుత్వాస్పత్రిలో బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 100 మంది రక్తదానం చేశారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం ఘనంగా





నిర్వహించి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ జడల అమరేందర్‌గౌడ్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ మాజీ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు, మాజీ వైస్‌చైర్మెన్ చింతల కిష్టయ్య, మాజీ జెడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవీ కిరణ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు జనగాం పాండు, పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్, కంచి మల్లయ్య మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా అజీముద్దీన్, దొడ్డికాడి భగత్, పంగరెక్కల స్వామి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఎడ్ల సత్తి రెడ్డి, సురపల్లి రమేష్, తుమ్మల పాండు, ఏక్బాల్ చౌదరి, వెల్దుర్తి రఘునందన్, తాడూరు బిక్షపతి, తాడెం రాజశేఖర్, ర్యాకల శ్రీనివాస్, చిందం మల్లికార్జున్, కాలేరు లక్ష్మణ్, బబ్లు, ఖాజం, ఇస్మాయిల్, ముజీబ్, సిల్వేరు మధు, మహిళా నాయకులు రత్నపురం పద్మ, పావని, వనజ, సుభాష్, శివ,నాగు, నితీష్, సూరజ్, ఇండ్ల శ్రీను, అజయ్ పాల్గొన్నారు.

రోడ్డును పట్టించుకున్న నాథుడే లేడు..!

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామం నుండి పెంబర్తి వరకు ఒకప్పుడు హైవే రోడ్డు ఒకనాడు మహార్దశ.నేడు ఈ రోడ్డును పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.కొన్నేండ్లుగా హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి హైవే రోడ్డులో ఉన్న దీనిని 35 ఏండ్ల నుండి రోడ్డుకు పునర్నిర్మాణ పనులు జరగలేదంటే అతిశయోక్తి కాదు.అందుకు ప్రధాన కారణం హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి ఆలేరు నుండి నేరుగా గుండ్లగూడెం, పెంబర్తి గేటును తప్పించేందుకు బైపాస్ రోడ్డు రావడంతో ఆలేరు నుండి నేరుగా పెంబర్తి గేటు అవతల వైపు రహదారి వేయడంతో పూర్వపు రోడ్డుకు కళతప్పింది. ఈ రోడ్డు గుండా నిత్యం వేలాది వాహనాలు గుండ్లగూడెం, పటేల్ గూడెం, శ్రీనివాసపురం, శివ లాల్ తండా , గ్రామాల ప్రజలు నిత్యం తిరగడంతో పాటు శ్రీనివాసపురం క్రషర్‌కు వెళ్లే భారీ వాహనాలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, విద్యార్థులను పాఠశాలలకు తీసుకెళ్తున్న స్కూల్ బస్సులు తిరుగుతుంటాయి.బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి పటేల్‌గూడెం గ్రామం నుండి ఈ రోడ్డు వరకు, శ్రీనివాసపురం గ్రామం నుండి ఈ రోడ్డు వరకు రోడ్డు వేసినప్పటికీ, ఈ రోడ్డును మరమ్మతులు,పునర్నిర్మాణపనులు చేపట్టలేదు. హైవే రోడ్డు ఇప్పుడు వర్షాకాలం వచ్చినప్పుడు గుంతలు మాయమై ఇంతకుముందు చాలా మంది గుంతలలో పడి యాక్సిడెంట్ చనిపోయిన వారు ఉన్నారు.వర్షం కొట్టిన సందర్భంలో ఆ గుంతలు కనబడకపోవడంతో కారులు చెట్టులకు గుద్దుకొని అందులో ఉన్నవారికి యాక్సిడెంట్ అయి చెట్టుకి బలంగ గుద్దుకొని ద్ది చనిపోయిన వారు ఉన్నారు.30 సంవత్సరాల్లో ఈ రోడ్డును ప్రభుత్వాలు ఎన్ని మారినా ఎంపీలు, ఎమ్మెల్యేలు అవుతున్న గాని ఇంతవరకు నిర్మాణాన్ని చేపట్టడంలో విఫలమయ్యారని చెప్పొచ్చు.30 ఏండ్ల నుండి ఈ రోడ్డు పనులు పటిష్టంగా చేపట్టాలని ఆయా గ్రామాల రాజకీయ ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఉద్యమిస్తూనే ఉన్నారు.వెంటనే రోడ్డును స్కూలు పిల్లలు, నిరుద్యోగస్తులు, చనిపోకుండా యాక్సిడెంట్లు, కాకుండా నాలుగేండ్లు ఎంపీలు, కాంగ్రెస్ట్ ఎమ్మెల్యే బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ ఎంపీ.ఇప్పుడైనా ఈ రోడ్డుకు మోక్షం కల్పిస్తారని శ్రీనివాసపురం, పటేల్ గూడెం, గుండ్లగూడం, పెంబర్తి, సిద్దికి గ్రామ ప్రజలు ఇబ్బంది పాలవుతున్నారు. ఎన్నికల హామీలలో ప్రజలకు చెప్పినట్టుగా రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు జూకంటి పౌల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మరమ్మతు పనులు చేపట్టాలని నిరసన

ఆలేరు పట్టణం నుండి గుండ్లగూడం, శివలాల్‌తండా, పటేల్‌గూడెం



,శ్రీనివాసాపురం,సిద్దంకి రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రోడ్డుపై గుంతల వద్ద నిరసన తెలియజేశారు. ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి నిధులు కేటాయించి మరమ్మతుపనులు చేపట్టాలని కోరారు.రోడ్డు మరమ్మతు పనులు జరిగేందుకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, గీతా కార్మిక సంఘం జిల్లా నాయకుడు భీమగాని కిషన్, చిక్కిల పరశురాములు, రమేష్, రాజు, ఆటో డ్రైవర్ నమిలి స్వామి, చిక్కిళ్ళ రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి
ఆదివారం | ఆగస్టు 11, 2024 | www.navatelangana.com

కొక్కిరేణి ఎత్తిపోతలకు నీరు విడుదల

నవతెలంగాణ-మునగాల

మండలంలోని కొక్కిరేణి ఎల్.30. 31ఎత్తిపోతల పథకానికి లిఫ్టు చైర్మెన్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు శనివారం మోటార్ల స్విచ్ ఆన్ చేసినీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం కింద రైతులంతా సమిష్టిగా నీటిని వినియోగించుకోవాలని కోరారు.విడుదల చేసిన నీటిని కాల్వ చివరి భూములకు అందే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఏఈ నర్సింహామూర్తి, మాజీ చైర్మెన్ పోటు లక్ష్మయ్య, మాజీ సర్పంచులు సారెడ్డి సైదిరెడ్డి, రావులపెంటవెంకన్న, మేకల నాగేశ్వరావురైతులు నందిగామ సైదులు, పోటు అశోక్‌కుమార్, ఎన్.చంద్రయ్య, బండి లచ్చయ్య, సైదులు పాల్గొన్నారు.



చినుకు పడితే చిత్తడే

నవతెలంగాణ-చింతలపాలెం

మండల పరిధిలోని కొన్ని గ్రామాలలో చినుకు పడితే చిత్తడిగా మారుతుంది.పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా తయా రయ్యాయి.చినుకు పడితే బురద మయంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గాంధీ నగర్ తండ, తదితర ప్రాంతాల్లో రోడ్లు చిత్తడి, చిత్తడిగా మారాయి. ఎత్తుపల్లాలుగా ఉన్నాయని, అంత బురదమయం అయ్యి రోడ్లలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన. చెందుతున్నారు. రోడ్లన్నీ గుంతలమయమై అధ్వానంగా ఉంది. దాంతో వాహనదారులు, పాదచారులు, పిల్లలు బయటకు వెళ్లాలంటే నరకయాతన పడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రోడ్లకు మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



శ్రీ రాంసాగర్ నీటికోసం రైతుల ఎదురుచూపులు

నవతెలంగాణ-మునగాల

శ్రీ రాం సాగర్ నీటి కోసం రైతులు వెయ్యికండ్లతో ఎదురు చూస్తున్నారు.అసలు నీటి విడుదల వుంటుందా లేదా అనే అనుమానాలు రైతులను వెంటాడుతున్నాయి.నీ రు వచ్చే ఆశలు రోజు రోజుకు స న్నగిల్లి పోతున్నాయి. ఎస్సారెస్పీ రెండోదశ ఆయకట్టు రైతులు పరిస్థితి దయనీయంగా మారింది.ఈ వానాకాలంలో నీటి విడుదల వి షయంలో స్పష్టత లేకపోవడంతో రైతాంగం అయోమయానికి గురవుతుంది..ఈ నెల 3 న హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయి సమగ్ర నీటిప్రణాళిక నిర్వాహణ కమిటీ సమావేశమైంది.సాగు నీ టి లభ్యతపై చర్చించింది.రాష్ట్రం లో వివిధ ప్రాజెక్టుల కింద సాగు నీటి కెటాయింపులు చేశారు.ఎ స్సారెస్పీ ప్రాజెక్టు లో తగినంతగా నీటి లభ్యత లేదనే కారణంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మరో రెండు వారాల తర్వాత సమా వేశమై ప్రాజెక్టులోకి వచ్చే నీటి లభ్యతను బట్టి వరి పంటలకు నీరు విడుదల చేసే అవకాశం వుంది.ఈసారి ఎస్సారెస్పీ ప్రాజెక్టు లో తగినంతగా నీరు లేక పోవడంతో ఎల్లంపల్లి,మిడ్ మానేర్, లోయర్ మానేర్ ఎగువన వున్న ఆయ కట్టుకు మాత్రమే నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు.గత వేసంగిలో ఆరు తడి పంటలకు మా త్రమే నీరందించారు.అవి కూడా అంతంత మాత్రమే.నీటి విడుదల షెడ్యూల్ ను అధికారులు తుంగ లో తొక్కారు.కాల్వలకు ఏనాడు సక్రమంగా నీరందలేదు. దీంతో రైతులు సాగు చేసిన పంటలు నిలువునా ఎండిపోయాయి. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి రైతులు తీవ్ర నష్టాల పాలైయ్యా రు.దీంతోఈ వానాకాలం సాగుపై రైతులు మరింత ఆశలు పెట్టుకున్నారు.ఎస్సారెస్పీ రెండవ దశ తుంగతుర్తి,సూర్యాపేట,కోదాడ నియోజవర్గాలకు విస్తరించి వుం ది.దీని పరిధిలో సుమారు 2 లక్ష ల ఎకరాలకు పైగానే ఆయకట్టు వుంది.2018 నుంచి ఏటా రైతు లకు రెండు పంటల కు నీరందుతుంది.ప్రతి ఏటా నీరందుతుంద నే ఆశతో రైతాంగం మొత్తం తమ భూములను అచ్చు కట్టి వరి పం టలనే సేద్యం చేస్తున్నారు.వరి పంటలు సేద్యం చేసే భూములు ఇతర పంటల సాగుకు అనుకూలించవు.గతంలో తమ భూముల్లో వేరుశనగ పత్తి, పెసర, కంది, పంటలను సాగు చేసుకునేవారు. ప్రస్తుతం రైతులు వరి పంటలు త ప్ప మరో పంట వేసుకోలేని పరిస్థితి దాపురించింది.ప్రస్తుతం రైతు లు భూములు బీడు భూములు గానే వున్నాయి.కొంత మంది మా త్రం బోరు బావులు తవ్వుకొని నా మ మాత్రం గా వరి పంటలను వే శారు.ఈ వానాకాలం లో అనువై న కార్తెలు దాటి పోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నా రు.కనీసం ఆగస్టు నెలలో నైనా కా ల్వకు నీరు విడుదల చేస్తే ఎంతో కొంత వరి పంటలు పండే అవకా శం వుందని రైతులు పేర్కొంటు న్నారు.ఈ నెల 17నుంచి మగకా ర్తె ఆరంభమైంది. అదిఈ నెల31న ముగిసి పుబ కార్తె ప్రారంభమౌతుంది. పుబ కార్తెలో రైతులు వరి పంటలు సాగు చేసేందుకు ముం దుకు రారు.ఆ కార్తెలో విత్తనం వే స్తే పంటలు దిగుబడులు రావని రైతులు బలంగా నమ్ముతారు.అయినా భూములను బీడుగా వుం చుకోలేక సాగు చేసేందుకే సిద్ధపడుతుంటారు.లాభ నష్టాలు ప క్కన పెడితే రైతాంగం మాత్రం నీటి కోసం కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు.



యూటీఎఫ్ 50 ఏండ్ల ఉద్యమప్రస్థానంలో అనేక పోరాటాలు

- యూటీఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు రాములు

నవతెలంగాణ-కోదాడరూరల్

అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా యూటీఎఫ్ 50 ఏండ్ల ప్రస్థానం దాటిందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్. రాములు అన్నారు.శనివారం పట్టణంలోని యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆ సంఘం ఆవిర్భావ దినోత్సవ స్వర్ణోత్సవ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడే సంఘం యూటీఎఫ్ సంఘం అన్నారు.సంఘం ఆవిర్భావంలో బలోపేతంలో అవిరామంగా కృషిచేసి అమరులైన ఉద్యమకారులను స్మరించారు.యూటీఎఫ్ పోరాటాలతోనే అనేక సమస్యలను పరిష్కరించ బడ్డా యన్నారు. సామాజిక స్పృహలో భాగంగా ఐక్య ఉపా ధ్యాయ ఫెడరేషన్ సమాజ రుగ్మతలను, అసమానతలను రూపుమాపేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వవిద్యారంగా బలోపేతానికి యూటీఎఫ్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సోంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు చిలక రమేష్, మండల బాధ్యులు మాతంగి శ్రీనివాస్, పిచ్చయ్య, మండ ఉపేందర్, ఆంజనేయులు, బాలరాజు, మాదాసుబాబు, శ్రీను, గోవర్ధన్,బావసింగ్, సుబ్బారావు, సాంబశివరావు, వీరన్నభరత్ బాబు, కిషోర్, నూకతోటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



నందిపాడులో మా ఊరి ప్రేమ కథ షూటింగ్

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

మిర్యాలగూడలో నందిపాడు లో మా ఊరి ప్రేమ కథ సినిమాకు సంబంధించి షూటింగ్ చిత్రీకరణ శనివారం ప్రారంభమైంది. వారాహి సినిమా బ్యానర్లో రూపొందిస్తున్న ఈ సినిమా నందిపాడు గ్రామంలోని పురాతన శివాలయం వద్ద చిత్రీకరిస్తున్నారు. తొలి షాట్ ను బిజెపి నాయకుడు వనం మదన్మోహన్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సినిమా రచయిత, దర్శకుడు అంజి అయాన్ మాట్లాడుతూ పురాతన శివాలయం నిర్మాణానికి తమ వంతుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కూరాకుల రవీంద్రకుమార్, వీటి యాదవ్, శంకర్, భార్గవ్, గిరి, రవిచారి తదితరులు పాల్గొన్నారు.



వివాహ వేడుకల్లో ...ఎమ్మెల్యేబాలునాయక్

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పట్టణంలోని కెఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పంగ మల్లయ్య సావిత్రి దంపతుల కుమారుడు పంగ శ్రీశైలం సంహితల వివాహానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునయక్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ అలంపల్లి నరసింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, గుమ్మడవెల్లి మాజీ ఎంపీటీసీ బొడ్డుపల్లిసైదులు, ఇస్లావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచులు బోడ యాదయ్య, ఆదిరాలరాము, లాలూనాయక్, కొడిదాల వెంకటయ్య ,బి. శ్రీనివాస్ పాల్గొన్నారు.



తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలి

నవతెలంగాణ-చివ్వెంల

రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించాలని ధనుక ఎస్ఎమ్ఈ శంకర్ , కేవీకే శాస్త్రవేత్త నరేష్ అన్నారు. శనివారం చివ్వెంల మండల పరిధిలోని తిరుమలగిరిలో ధనుక కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఒక్కరోజు అవగాహన సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పంట పొలాలకు ఆశించే చీడ పీడలను త్వరితగతన గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రైతు పండించే పంటలపై ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ఉండాలన్నారు. ధనుక కంపెనీ ఆధ్వర్యంలో అందించే మోర్టార్ , కెంప, మైకోర్ ,గోడివ సూపర్ తదితర మందుల పనితీరుపై అవగాహన కల్పించారు. అనంతరం రైతులను శాలువాలతో పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పవన్ , కిరణ్, డీజీఎమ్ సునిల్ కుమార్ , సాంబశివరావు, నవీన్, నరేష్ రెడ్డి, పాల్గొన్నారు.

ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు కుట్ర

నవతెలంగాణ-దేవరకొండ

ఉపాధి హామీని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొలుగురి నర్సింహా ఆరోపించారు.శనివారం పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో జరిగిన ఆ సంఘం నియోజకవర్గం నిర్మాణ సమావేశం లో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూ.70 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. కూలీలకు 00 రోజులు పని దినాలు పెంచి పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.700 కూలి ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో దేపా సుదర్శన్ రెడ్డి, ఉప్పునుంతల వెంకటయ్య, మోగిల్లా వెంగళయ్య, వేముల బుచ్చయ్య, కిన్నెర భారీములు, ఎలిమినేటి హుస్సేన్, కూన వెంకటయ్య రామావత్ శంకర్ నాయక్, కూరాకుల రమేష్, గంగలి పుల్లయ్య, పెరుమాండ్ల లాలయ్య, వింజమూరు నరసింహ,కోలుకుల కృష్ణయ్య, సంబారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు శుభ్రత

నవతెలంగాణ-చండూరు

భారతదేశ నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన హర్ ఘర్ తీరంగా అభియాన్ లో కార్యక్రమంలో భాగంగా శనివారం మున్సిపల్ పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను శుభ్రం చేశారు. అనంతరం వారి విగ్రహాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ, సముద్రాల వెంకన్న ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపర్తి యాదగిరి సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు భుతారాజు శ్రీహరి పెర్ల శంకర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సోమ శంకర్, దోటి శివ కుమార్, కటకం నరేష్, రవిరాల శ్రీను,చిట్టిపోలు వెంకటేశం, సామా రఘుమారెడ్డి, వెంకన్ననవీన్, శ్రీకాంత్ సాగర్ పాల్గొన్నారు.



పరిసరాల పారిశుద్ధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

పరిసరాల పారిశుధ్యంలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ నిరంజన్ అన్నారు. శనివారం గోపాలపురంలో నిర్వహిస్తున్న హెల్త్‌క్యాంపును ఆయన సందర్శించారు. గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ దోమల నివారణ, డ్రైడేపట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా జాగ్రత్త వహించాలని, కూలర్లు, టైర్లు, తొట్లలో ఓవర్‌హెడ్ ట్యాంకుల్లో దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలన్నారు. ప్రజలు దోమతెరలు వాడటం శరీరన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తులు ధరించడం, ఓడోమస్, జెట్ కాయల్స్ వాడడం వలన దోమల ద్వారా వచ్చే వాధ్యులను అరికట్టవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణి, సీహెచ్ఓ పద్మ, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, ఝాన్సీ, ఆశా కార్యకర్తలు, యశోధ, విజయ, నాగేంద్ర,జానకి, వీరనాగమ్మ సత్యవతి పాల్గొన్నారు.



మహాపూర్ణాహుతితో ఘనంగా ముగిసిన ఉత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న విశేష ఉత్సవాలలో భాగంగా శనివారం సుదర్శన జయంతిని పురస్కరించుకొని సుదర్శన మహా యాగాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలచార్యుల ఆధ్వర్యంలో తెల్లవారుజామునే స్వామివారికి ప్రత్యేక పంచామృత అభిషేకములు నిర్వహించి శ్రీ సుదర్శన యాగానికి అంకురార్పణ చేశారు తదనంతరం అగ్నిప్రతిష్ట నిర్వహించి సుదర్శన మహా యాగం నిర్వహించారు. భక్తులు శ్రావణ శనివారం కావడంతో అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించి తరించారు ఈ సందర్భంగా శ్రీ సుదర్శన శతక పారాయణం నిర్వహించి మూల మంత్ర హెూమాలు నిర్వహించి మహా పూర్ణాహుతి జరిపారు. తదనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తదియారాధన అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వై శ్రీనివాసరెడ్డి అర్చకులు సంకర్షణాచార్యులు శ్రీహరిచార్యులు ఫణికుమార్ ఆచార్యులు ఉపేంద్ర ఆచార్యులు అండాళ్ గోష్ఠి భక్త బృందం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెనరా బ్యాంక్ మేనేజర్ శ్రీ వెంకట ఫణీంద్ర శర్మ దంపతులు మరియు పాలవరపు రామ్ కుమార్ దంపతులు భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించిన భక్తులకు వేణుగోపాలాచార్యులు వేద ఆశీస్సులు అందజేశారు.



మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనను జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నియోజకవర్గంలోని అడవిదేవులపల్లిలో నిర్మిస్తున్న దున్నపోతులగండి లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పురోగతిపై సమీక్షా సమావేశానికి నేడు ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఉదయం 11.30గంటలకు రానున్నారని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిఅన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పర్యటనకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని ఆయనకోరారు. ఆయన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధీరావత్ స్కైలాజ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, పొదిల శ్రీనివాస్, అర్జున్ తదితరులు ఉన్నారు.



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్గొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శనివారం లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన పెండెం చంద్రయ్య, జక్కలి వెంకన్న, విశ్వనాధుల గోవర్ధన్ చారి, తెల్ల సైదులు, గుండె మారయ్య, నారగోని ఎల్లయ్యకు మొత్తం రూ.1,53,500 మంజూరయ్యాయి. ఈ సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను పెద్దసూరారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి యాదవ్, మాజీ ఎంపిటిసి పెండం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, ఎర్ర మాదమోహన్ రెడ్డి(పంతులు), యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రామలింగం, సోషల్ మీడియా అధ్యక్షుడు నరేష్ పటేల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రవీణ్, పురుషోత్తం, నరేందర్, సైదులు,నవీన్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ముస్లిం ఐక్య కార్యాచరణ సమైక్యవేదిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీలు శనివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు కలసి వినతి పత్రం అందజేశారు.. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్ పల్లి ,అమ్మనబోలు, అక్కనపల్లి ఏపీ లింగోటం కట్టంగూరు. ఐటిపాముల రామన్నపేట మండల , ముస్లిం మైనారిటీ లు ఎమ్మెల్యే వేముల వీరేశం తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముస్లిం మైనార్టీ సమస్యలపై , మజీద్ , ఖా బ్రస్తాన్ ప్రహరి గోడల నిర్మాణం గురించి ఎమ్మెల్యేకు వివరించారు.ఈ సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలో పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. దీనికి ముస్లిం సోదరులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ చట్టాన్ని ఇండియా కూటమి రాహుల్ గాంధీ నేతృత్వంలో వ్యతిరేకించడం హర్షణీయమైనదని ముస్లిం లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ నాయకులు ఎండి సర్వర్ అలీ ,ఎండి కైసర్, ఎండి అమీన్, ఎం డి అక్రమ్, నన్నేసాహెబ్, లతీఫ్ ఖాన్ సమీర్ మోబిన్, ఖాజ మొయినుద్దీన్ లాలు సయ్యద్ బాషా, ఖాలిద్పాష , 200 మంది ముస్లిం మైనార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్ మాజీ సర్పంచ్ నూకల శంకర్, మాజీ ఎంపీటీసీ కొంపెల్లి సైదులు సర్పంచులు పాల్గొన్నారు.



బదిలీలను నిలిపివేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

రోజువారీ కూలీలైన హమాలీలను హైద్రబాద్ కు బదిలీ పేరుతో ఉత్తర్వులను జారీ చేయడం తగదని తక్షణం ఉత్తర్వులను రద్దు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.శుక్రవారం విలేఖర్లతో మాట్లాడుతూ 1975లో కొద్దిమంది హమాలీలతో ప్రారంభమై కేంద్రప్రభుత్వానికి సహకరించి ప్రాణాలను లెక్కచేయకుండా పని చేసి అటు ప్రభుత్వాలకు సహకారం అందించగా ఇటు హమాలీలకు పని దొరికి ఉపాధి దొరికిందన్నారు.అటువంటి హమాలీ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 1,2003 లో మినిమం రోజు కూలీ నిర్ణయించి కొద్దిమందిని మాత్రమే ఎంపిక చేశారన్నారు.పనికి తగ్గట్టు హమాలీలను నియామకం చేయకపోవడంతో అనేకమంది నాన్ డిపీఎస్ హమాలిలుగా పని చేయాల్సి వస్తోందన్నారు.ఇప్పటికైనా ఎఫ్సిఐ ఉన్నతాధికారులు దృష్టి సారించి డిపిఎస్ కార్మికుల బదిలీలను తక్షణం నిలిపివేయాలని,మిగిలిన నాన్ డిపీఎస్ హమాలీలను సైతం డిపిఎస్ లో తీసుకొని కనీస కూలీతో పని చేయించుకొని అందరికీ న్యాయం చేయాలన్నారు. హైద్రబాద్ నగర ఖర్చులో సామాన్య హమాలిలు జీవించలేరని చెప్పారు. హమాలీల శ్రేయస్సు దృష్ట్యా బదిలీలపై పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు.

మధ్యాహ్న భోజనం పథకం కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సంఘం జిల్లా అధ్యక్షురాలు కరీమున్నీసా అన్నారు. శనివారం దామరచర్ల మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరేరామా హరే కృష్ణ సంస్థకు అప్పగించాలనుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 13న మండల కేంద్రాల్లో విద్యాశాఖ అధికారులకు వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు, ఈనెల 21న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట తలపెట్టే ధర్నాను జయప్రదం చేయాలని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు లక్ష్మమ్మ, ఝాన్సీ, పర్వీన్, కమలమ్మ, నాగమణి, సుర్ధాన్, వెంకటమ్మ, దయానంద్, సుబాని పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ

నవతెలంగాణ నల్గొండ కలెక్టరేట్

కనగల్ మండలం రేగట్టే గ్రామానికి చెందిన వేముల చంద్ర మౌళి జ్ఞాపకార్థం, అయన వర్థంతి సందర్భంగా శనివారం ఆయన సతీమణి వేముల మంగ తాయమ్మ ప్రాథమిక పాఠశాల 100 మంది విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు, పెన్సిళ్ళు, ప్రైజులు పంపిణీచేశారు. అంతేకాకుండాపాఠశాలలో 1 నుండి 5 వ తరగతులలోని ప్రథమ, ద్వితీయ ర్యాంకు పొందిన వారికి ప్రైజులు తో పాటు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రైజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త పేదరికంలో చదువుకొని, ఉన్నత స్థానానికి చేరుకున్నారని, వారి ఆశయం మేరకు పేద పిల్లలకు సహాయపడాలని, ప్రతి ఏడాది ఆయన వర్ధంతి రోజున నోటు బుక్స్ పంపిణి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ జాన్ ఖాన్, ఎఎపి చైర్మన్ రమాదేవి, ఉపాధ్యాయులు, సిఆర్పి సంతోష్ కుమార్, వారి కుమారులు ప్రకాష్ గౌడ్, కుమార్తెలు గీతాంజలి, గిరిజ పాల్గొన్నారు.

సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న డ్రైవర్. కండక్టర్. మెకానికుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ఎంప్లాయిస్ యూనియన్ మిర్యాలగూడ డిపో గౌరవ అధ్యక్షులు మహ్మద్ సయీద్. జిల్లా అధ్యక్షులు జమాల్ గౌడ్. రాష్ట్ర కార్యదర్శి భాసాని వెంకటయ్య డిమాండ్ చేశారు.శనివారం సీపీఐ కార్యాలయంలో జరిగిన డిపో కమిటీ సమావేశంలో మాట్లాడారు. పెంచిన పనివారాన్ని తగ్గించి పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నూతన రిక్రూట్మెంట్ చేపట్టి మహాలక్ష్మి పథకం ద్వారా పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను నడపాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాండురంగయ్యజిల్లా జాయింట్ సెక్రెటరీ బి మహేందర్. డిపో అధ్యక్షులు వెంకన్న. సెక్రటరీ బివై కోటయ్య. ట్రెజరీ రాజేష్. ప్రచార కార్యదర్శి కెపి సైదయ్య. సంస్కృతిక కార్యదర్శి ఏవి రామయ్య. లింగయ్య, వెంకన్న, శ్రీను, సాయన్న, తదితరులు పాల్గొన్నారు

విద్యుద్ఘాతంతో ఎద్దు మృతి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన పర్నే నర్సిరెడ్డికి చెందిన ఎద్దు శనివారం పొలంలో మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెను అనుకోవడంతో విద్యుద్ఘాతమై అక్కడికక్కడే మృతి చెందింది.ఎద్దు విలువ రూ.60వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు.విద్యుత్, పశు సంవర్ధక శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీరు పెట్టుకుంది.